http://www.agnidharanews.com

# అగ్నిధార

ఆదివారం 20 ఏప్రిల్ 2025

నిజాల నిప్పు కణిక

పేజీలు : 5 వెల : 5/-

Published from Peddapalli Ciculated by Hyderabad, , , Sangareddy, jagityala, Rangareddy, Khammam,Medchal Medak Siddipet, Nalgonda, , warangal, Nizamabad






## కూటి కోసం కోటి తిప్పలు

### కూలి పనికి కుమురంభీం మనవడు

- ప్రభుత్వం గతంలో ఐదెకరాల సాగుభూమి ఇచ్చినప్పటికీ.. తలదాచుకునేందుకు ఇల్లు లేదు
- గతంలో గుస్సాడీ రాజుకు ఇచ్చిన గౌరవం మాదిరిగానే.. తనను గుర్తించి ఆదుకోవాలని విజ్ఞప్తి

కెరమెరి (ఆసిఫాబాద్)

గిరిజన వీరుడు కుమురం భీం మనవడు కుమురం సోనేరావు.. చేతిలో చిల్లి గవ్వలేక ఉపాధి పనులకు వెళ్తున్నాడు. కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (యు) మండలం దోబే గ్రామానికి చెందిన కుమురం సోనేరావు, గౌరుబాయి దంపతులు.. పదిహేను - మిగతా3లో

# తెలంగాణలో డ్రైపోర్ట్



- దిల్లీ పరిస్థితిని చూసి మనం గుణపాఠం నేర్చుకోవాల్సిన అవసరం లేదా?
- తెలంగాణలో ఐటీ, ఫార్మా రంగంలో సాధించాల్సినంత ప్రగతి సాధించాం
- ప్రపంచంతో పోటీ పడేలా రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకుందాం
- "టోక్యోలో అభివృద్ధి చేసిన రివర్‌ఫ్రంట్‌ను పరిశీలించాం
- మూసీ నది ప్రక్షాళనకు కొంత మంది అడ్డుపడుతున్నారు
- మూసీ ప్రక్షాళన, మెట్రో విస్తరణ, రీజనల్ రింగ్ రోడ్, రేడియల్ రోడ్స్ తెలంగాణ పురోగతికి కీలకం.
- జపాన్ పర్యటనలో సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్

తెలంగాణలో ఐటీ, ఫార్మా రంగంలో సాధించాల్సినంత ప్రగతి సాధించామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. జపాన్ పర్యటనలో ఉన్న ఆయన.. అక్కడి తెలుగు సమాఖ్య కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తెలంగాణలో డ్రై పోర్ట్ ఏర్పాటు చేయబోతున్నామని చెప్పారు. ప్రపంచంతో పోటీ పడేలా రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకుందామన్నారు. "టోక్యోలో అభివృద్ధి చేసిన రివర్‌ఫ్రంట్‌ను పరిశీలించాం. మూసీ నది ప్రక్షాళనకు కొంత మంది అడ్డుపడుతున్నారు. దిల్లీ పరిస్థితిని చూసి మనం గుణపాఠం నేర్చుకోవాల్సిన అవసరం లేదా? మూసీ ప్రక్షాళన, మెట్రో విస్తరణ, రీజనల్ రింగ్ రోడ్, రేడియల్ రోడ్స్ తెలంగాణ పురోగతికి కీలకం. తెలంగాణకు - మిగతా3లో



# ధాన్యం కొనుగోళ్లపై ఆరా

- కలెక్టర్లు క్షేత్రస్థాయిలో పర్యటించి కొనుగోళ్లను పర్యవేక్షించాలి
- ఈ ఏడాది యాసంగిలో రికార్డు స్థాయిలో 127.50 లక్షల టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని అంచనా
- ధాన్యం కొనుగోళ్లపై మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి సమీక్ష

హైదరాబాద్

ధాన్యం కొనుగోళ్లను తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకుందని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి అన్నారు. కలెక్టర్లు క్షేత్రస్థాయిలో పర్యటించి కొనుగోళ్లను పర్యవేక్షించాలన్నారు. వివిధ జిల్లాల కలెక్టర్లతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. పౌరసరఫరాలశాఖ ముఖ్య అధికారులతోనూ సమీక్షించారు. ధాన్యం కొనుగోళ్లపై ఆరా తీశారు. " ఈ ఏడాది యాసంగిలో రికార్డు స్థాయిలో 127.50 లక్షల టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని అంచనా వేస్తున్నాం. వానకాలం, యాసంగి కలిపి 281 లక్షల టన్నుల దిగుబడి వచ్చే అవకాశముంది. అందుకు అనుగుణంగా కొనుగోలు కోసం అధికారులు ఏర్పాట్లు చేసుకోవాలి" అని ఉత్తమ్ సూచించారు.

## ఆఫ్ఘనిస్థాన్‌లో భూకంపం....

- భారత్, పాక్‌లోనూ ప్రకంపనలు
- ఆఫ్ఘనిస్థాన్‌లో 5.8 తీవ్రతతో భూకంపం నమోదు
- ఉత్తర భారత్‌లోని ఢిల్లీ, జమ్మూకశ్మీర్‌లో ప్రకంపనలు
- పాకిస్థాన్‌లో పలు ప్రాంతాల్లో కంపించిన భూమి



## త్వరలో భారత్‌కు ఎలాన్ మస్క్..

- స్వయంగా ప్రకటించిన టెస్లా బాస్
- 'ప్రధాని మోదీతో మాట్లాడటం గౌరవంగా ఉంది
- ఈ ఏడాది చివర్లో భారతదేశాన్ని సందర్శించడానికి నేను ఆసక్తిగా ఎదురుచూస్తున్నాను'
- ఎక్స్‌లో ఎలాన్ మస్క్‌పోస్ట్





## మే 2న కేదార్‌నాథ్, మే 4న బద్రీనాథ్ ఆలయాలు ఓపెన్

- ఆలయ కమిటీ వెల్లడి
- చార్‌ధామ్ యాత్ర లో భాగంగా కేదార్‌నాథ్ ఆలయ ద్వారాలను మే 2 ఉదయం తెరవనున్నట్లు వెల్లడి
- ఏటా శీతాకాలం ప్రారంభం కాగానే ఈ ఆలయాలను మూసివేస్తారు
- ఆ సమయంలో ఆలయాలు మొత్తం మంచుతో కప్పుకుపోయి ఉంటాయి

2

# బీజేపీతో బీఆర్ఎస్ లోపాయికారీ ఒప్పందం



- 'మోదీకి దాసోహమైంది మీరు కాదా?'
- కవితను కాపాడేందుకు కేటీఆర్ బీజేపీకి కట్టు బానిసలా పనిచేస్తున్నారు
- బీజేపీని గెలిపించేందుకు కేటీఆర్ తాపత్రయపడుతున్నారని విమర్శ
- కవిత కోసం కేటీఆర్ బీజేపీకి ఊడిగం చేస్తున్నారని వ్యాఖ్య
- బీఆర్ఎస్ హయాంలో పాలకులు సొంత ప్రయోజనాలకే పెద్ద పీట వేశారని వ్యాఖ్య

హైదరాబాద్

దొంగల ముఠాలా రాష్ట్రాన్ని పదేళ్లు దోచుకున్నది మీరంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ ధ్వజమెత్తారు. అవినీతి కేసుల నుంచి తప్పించుకోవడానికి బీజేపీతో బీఆర్ఎస్ లోపాయికారీ ఒప్పందం పెట్టుకున్నదని ఆరోపించారు. 'రాష్ట్రాన్ని పదేళ్లు దోచుకున్న మీరు.. అవినీతి కేసుల నుంచి తప్పించుకోవడానికి బీజేపీతో లోపాయికారీ ఒప్పందం పెట్టుకున్నారు. పదేళ్లలో రాష్ట్రాన్ని దోచుకోవడమే లక్ష్యంగా పనిచేసిన మీరు.. మీ అక్రమాలపై కేంద్రం చర్యలు తీసుకోకుండా నరేంద్ర మోదీకి దాసోహమయ్యారు. మీ బలహీనతలను ఆసరాగా తీసుకున్న బీజేపీ రాష్ట్రానికి న్యాయంగా రావాల్సిన వాటాలను, నిధులను ఇవ్వకుండా అన్యాయం చేసింది. సొంత ప్రయోజనాలకే పెద్ద పీట వేసిన మీరు బీజేపీ ప్రభుత్వాన్ని ప్రశ్నించకపోవడంతో రాష్ట్రం అన్ని రంగాల్లో వెనుకబడింది. పదేళ్లలో కేంద్రంలోని - మిగతా3లో



## ఎస్ఎల్బీసీలో డేంజర్ జోన్‌కు చేరిన సహాయక చర్యలు

- 24న తదుపరి చర్యలపై సమీక్షా ?
- టన్నెల్‌లో గల్లంతైన ఆరుగురి కోసం కేంద్ర, రాష్ట్ర విభాగాలకు చెందిన రెస్క్యూ సిబ్బంది 56 రోజులుగా సహాయక చర్యలు
- ప్రమాదం జరిగిన ప్రదేశంలో పై నుంచి గుట్టను తొలగించడమా? అనేది అధికారులు ఆలోచిస్తున్నట్లు సమాచారం.

అచ్చంపేట

దోమలపెంట శ్రీశైలం ఎడమగట్టు సొరంగంలో ప్రమాద సంఘటన ప్రాంతంలో సహాయకచర్యలు కొనసాగుతున్నాయి. టన్నెల్‌లో గల్లంతైన ఆరుగురి కోసం కేంద్ర, రాష్ట్ర విభాగాలకు చెందిన రెస్క్యూ సిబ్బంది 56 రోజులుగా సహాయక చర్యలు చేపడుతున్నారు. అయితే సొరంగంలో చివరిదశకు సహాయక చర్యలు వెళ్లగా మిగిలిన ప్రదేశంలో సహాయక చర్యలకు - మిగతా3లో




## ఇటలీ ప్రభుత్వం కీలక నిర్ణయం

- తొలిసారి జైల్లో ఖైదీలకు సెక్స్ రూమ్స్
- ములాఖత్ సమయంలో తమ భాగస్వాములతో ఖైదీలు ఈ గదుల్లో ఏకాంతంగా గడపొచ్చు
- ఖైదీలు తమ భాగస్వాములను ప్రైవేటుగా కలుసుకునే హక్కు ఉందని తీర్పు ఇచ్చిన అక్కడి న్యాయస్థానం

2

# ఆఫ్ఘనిస్థాన్‌లో భూకంపం

ఈ మధ్యాహ్నం ఆఫ్ఘనిస్థాన్‌లో సంభవించిన భూకంపం ప్రభావం ఉత్తర భారతదేశంపైనా పడింది. ఢిల్లీ-ఎన్‌సీఆర్, జమ్మూకశ్మీర్ సహా పలు ప్రాంతాల్లో భూమి కంపించడంతో ప్రజలు స్వల్ప భయాందోళనలకు గురయ్యారు. అయితే, భారత్‌లో ఎక్కడా ఆస్తి లేదా ప్రాణ నష్టం జరిగినట్లు తక్షణ సమాచారం లేదు. ఇదే సమయంలో పాకిస్థాన్‌లోనూ భూమి కంపించింది. భారత జాతీయ భూకంప అధ్యయన కేంద్రం వెల్లడించిన వివరాల ప్రకారం, శనివారం మధ్యాహ్నం 12:17 గంటలకు (భారత కాలమానం ప్రకారం) ఆఫ్ఘనిస్థాన్‌లో భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేలుపై దీని తీవ్రత 5.8గా నమోదైంది. ఈ భూకంపం కారణంగా ఉత్తర భారతదేశంలోని ఢిల్లీ-ఎన్‌సీఆర్, జమ్మూకశ్మీర్ వంటి ప్రాంతాల్లో భూమి కొద్దిసేపు కంపించింది. శ్రీనగర్‌లోని ఒక కార్యాలయంలో పనిచేస్తున్న వ్యక్తి మాట్లాడుతూ, "నేను కూర్చున్న కుర్చీ కదలడంతో భూమి కంపించినట్లు గ్రహించాను" అని తెలిపారు. ప్రకంపనలతో కొద్దిసేపు



ఆందోళన నెలకొన్నప్పటికీ, భారత్‌లో ఇప్పటివరకు ఎలాంటి నష్టం జరిగినట్లు వార్తలు రాలేదని, పరిస్థితిని అధికారులు పర్యవేక్షిస్తున్నారని తెలిసింది. కాగా, పాకిస్థాన్‌లో కూడా భూ ప్రకంపనలు సంభవించాయి. స్థానిక కాలమానం ప్రకారం ఉదయం 11:47 గంటలకు 5.9 తీవ్రతతో భూకంపం వచ్చినట్లు పాకిస్థాన్ నేషనల్ సీస్మిక్ మానిటరింగ్ సెంటర్ పేర్కొంది. దీని భూకంప కేంద్రం ఆఫ్ఘనిస్థాన్-తజికిస్థాన్ సరిహద్దు ప్రాంతంలో, భూమికి 94 కిలోమీటర్ల లోతున ఉన్నట్లు గుర్తించారు. పాకిస్థాన్‌లోని ఇస్లామాబాద్, లాహోర్, రావల్పిండి, పెషావర్ నగరాలతో పాటు ఖైబర్ పఖ్తూన్‌ఖ్వా రాష్ట్రంలోని లోయర్ దిర్, బజౌర్, మలకండ్, నౌషెరా, దిర్ బాల, షబ్కదర్, మొహమండ్ వంటి పలు ప్రాంతాల్లో భూమి తీవ్రంగా కంపించింది. దీంతో ప్రజలు భయంతో ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. అయితే, పాకిస్థాన్‌లో కూడా ఇప్పటివరకు ఎలాంటి ఆస్తి లేదా ప్రాణ నష్టం జరిగినట్లు సమాచారం లేదు. పాక్ లోని ఈ ప్రాంతంలో వారం రోజుల వ్యవధిలో భూకంపం రావడం ఇది రెండోసారి. గత శనివారం కూడా పాకిస్థాన్ రాజధాని ఇస్లామాబాద్‌తో పాటు ఖైబర్ పఖ్తూన్‌ఖ్వా, పంజాబ్ ప్రావిన్స్‌లలోని కొన్ని ప్రాంతాల్లో 5.5 తీవ్రతతో భూకంపం సంభవించిన విషయం తెలిసిందే. పాకిస్థాన్ భూకంపాల ముప్పు ఎక్కువగా ఉన్న ప్రాంతం కాగా, 2005లో సంభవించిన భారీ భూకంపం 74,000 మందికి పైగా ప్రాణాలను బలితీసుకుంది.

# రెండు దశాబ్దాల తర్వాత 'బంధం' కలుస్తోంది!

ఎన్నో ఏళ్లుగా 'రాజకీయ కత్తులు' దూసుకుంటూనే ఉన్నారు.. ఎత్తులకు పై ఎత్తులు వేసుకుంటూనే ఉన్నారు. వీరి వైరం సుమారు రెండు దశాబ్దాల నాటిది. ఒకప్పుడు కలుసున్న బంధం.. చాలా ఏళ్ల పాటు దూరంగానే ఉంటూ వచ్చింది. అది రాజకీయ వైరం కావడంతో ప్రజల్నే నమ్ముకుని పోరాటం సాగించారు. వారిలో ఒకరు ఉద్ధవ్ ఠాక్రే అయితే.. ఇంకొకరు రాజ్ ఠాక్రే. వరుసకు సోదర బంధం వారిది. కానీ శివసేన వ్యవస్థాపకుడు బాలాసాహెబ్ ఠాక్రే జీవించి ఉన్న కాలంలోనే రాజ్ ఠాక్రే బయటకు వచ్చేశారు. శివసేనలో విభేదాల కారణంగా రాజ్ ఠాక్రే అక్కడ ఇమడలేక బయటకు వచ్చేశారు. ఎమ్మెన్నెస్ అంటూ పార్టీ స్థాపించి తన ఉనికిని మహారాష్ట్రలో చాటుకునే యత్నం చేశారు. కానీ ఆయన ఆశించిన ఫలితాలు ఏమీ చూడలేకపోయారు. చివరకు ఉద్ధవ్ ఠాక్రేతో కలిసేందుకు సిద్ధమయ్యారు రాజ్ ఠాక్రే.

**శివసేనతో కలుస్తా..**

ప్రస్తుతం మహారాష్ట్రలో సైతం హిందీ భాషా యుద్ధం నడుస్తోంది. తమకు థర్డ్ లాంగ్వేజ్ గా హిందీని తప్పనిసరి చేయాలని కేంద్రం చూస్తోంది. కేంద్ర ప్రభుత్వపు త్రి భాషా విధానంలో భాగంగా హిందీ థర్డ్ లాంగ్వేజ్ అంశాన్ని పలు రాష్ట్రాలు వ్యతిరేకిస్తున్నాయి. అయితే మహారాష్ట్రలో బీజేపీ ప్రభుత్వమే కాబట్టి ఇక్కడ పెద్దగా అభ్యంతరాలు ఉండకపోవచ్చు. కానీ ఉద్ధవ్ ఠాక్రే శివసేన(యూబీటీ)తో పాటు రాజ్ ఠాక్రే నేతృత్వంలోని ఎమ్మెన్నెస్ కూడా దీన్ని వ్యతిరేకిస్తోంది. అందుకే తాము ఒక్కటిగా పోరాడాలని నిర్ణయించుకున్నట్లు రాజ్ ఠాక్రే తెలిపారు. ఫిల్మ్ మేకర్ మహేష్ మంజ్రేకర్ నిర్వహించిన పాడ్ కాస్ట్ లో మహారాష్ట్ర నవనిర్మాణ్ సేన అధినేత రాజ్ ఠాక్రే మాట్లాడుతూ.. తమ మధ్య ఉన్న విభేదాల్ని పక్కన పెట్టి రాష్ట్రం కోసం ఒక్కటవ్వాలని ఉందని పేర్కొన్నారు. శివసేనతో కలిసి పోరాటం చేయటానికి నిశ్చయించుకున్నానని, అది కూడా వారికి ఇష్టమైతేనే అంటూ రాజ్ ఠాక్రే పేర్కొన్నారు. ఇక్కడ మరాఠీల కమ్యూనిటీని రక్షించడంతో పాటు మరాఠీ భాషను కాపాడుకోవడం ముఖ్యమన్నారాయన.

**మరి ఉద్ధవ్ ఏమన్నారంటే..**



తనతో రాజ్ ఠాక్రే కలుస్తానంటే ఏమీ ఇబ్బంది లేదన్నారు. తమ మధ్య భేదాభిప్రాయల కారణంగా ఎవరికి వారు అన్నట్లు ఉంటున్నామని, రాజ్ వస్తానంటే తనకు అభ్యంతరం ఏమీ లేదన్నారు. కాకపోతే మరాఠీ కమ్యూనిటీని వ్యతిరేకించే శక్తులను వెంటబెట్టుకు రావద్దని తన కండిషన్ అంటూ ఉద్ధవ్ పేర్కొన్నారు. ' మన శత్రువర్గాన్ని ఇంటికి ఆహ్వానించి.. వారికి భోజన తాంబూలం ఇచ్చే సాంప?ద్రాయాన్ని రాజ్ ఠాక్రే వదిలేతేనే తనతో కలవచ్చన్నారు. ఇక్కడ ఇద్దరికీ రాష్ట్ర ప్రయోజనాలే ముఖ్యమని ఉద్ధవ్ ఠాక్రే వ్యాఖ్యానించారు. 2024 లోక్ సభ ఎన్నికల సమయంలో ఎమ్మెన్నెస్.. ఎన్డీఏకు దగ్గరై వారికి మద్దతిచ్చింది. ఇప్పుడు ఎన్డీఏ ప్రభుత్వ వైఖరిపై అసహనంతో ఉన్న రాజ్ ఠాక్రే.. శివసేన(యూబీటీ) తో కలవడానికి సిద్ధం కావడం మహారాష్ట్ర రాజకీయాల్లో ఆసక్తిని రేపుతోంది.

**20 ఏళ్ల కిందటే.. బయటకు**

దాదాపు 19 ఏళ్ల కిందట బాలాసాహెబ్ ఠాక్రే నేతృత్వంలోని శివసేన నుంచి బయటకువచ్చిన రాజ్ ఠాక్రే 2006 మార్చి తొమ్మిదో తేదీన ఎమ్మెన్నెస్ పార్టీని స్థాపించారు. ఆ తరువాత 2009లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మొదటిసారి తమ పార్టీ తరఫున అభ్యర్థులను బరిలోకి దింపారు. వీరిలో ఏకంగా 13 మంది ఎమ్మెల్యేలను గెలిపించుకుని ప్రశంసలు అందుకున్నారు. ఆ సమయంలో ఎమ్మెన్నెస్‌కు 5.71 శాతం ఓట్లు పోలయ్యాయి. కానీ తరచూ పరాయిప్రాంతం వారిని ముఖ్యంగా ఉత్తరభారతీయులను లక్ష్యంగా చేసుకుని పదేపదే విమర్శించడంతో పార్టీ ప్రాబల్యం క్రమేపీ తగ్గుతూ వచ్చింది. 2014లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఒక్కరంటే ఒక్కరే గెలవగా మొత్తంమీద 3.15 శాతం ఓట్లు పోలయ్యాయి. ఆ తరువాత 2019లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కూడా ఇదే పరిస్థితి పునరావృతమైంది. కేవలం 2.25 శాతం ఓట్లు పోలైనప్పటికీ కల్యాణ్ నియోజక వర్గం నుంచి రాజు పాటిల్ ఒక్కరే గెలిచారు. అక్కడ నుంచి ఎమ్మెన్నెస్ గ్రాఫ్ క్రమేపీ తగ్గుతూ వచ్చింది. ప్రస్తుతం తన పార్టీ ఉనికే ప్రమాదంలో పడిన సమయంలో ఎమ్మెన్నెస్ చీఫ్ రాజ్ ఠాక్రే.. ఉద్ధవ్ ను కలవడానికి సిద్ధమైనట్లు పలువురు విశ్లేషిస్తున్నారు.

# కేంద్రంలో ఏం జరుగుతోంది?

**న్యూఢిల్లీ :** ఢిల్లీ రాజకీయాలు ఆసక్తి రేకెత్తిస్తున్నాయి. అతి త్వరలోనే కేంద్రంలో కీలక పరిణామాల ఉండబోతున్నాయనే సంకేతాలు కనిపిస్తున్నాయి. చట్టాల ఆమోదం విషయంలో రాష్ట్రపతికి సుప్రీంకోర్టు కాల పరిమితి విధించిన అంశంతో పాటు కేంద్ర కేబినెట్ పునర్ వ్యవస్థీకరణ, బెంగాల్‌లో రాష్ట్రపతి పాలన, భారతీయ జనతా పార్టీకి కొత్త అధ్యక్షుడి ఎన్నిక, పార్టీలో సంస్థాగత మార్పులు సహా పలు కీలక అంశాలపై బీజేపీ ప్రత్యేక దృష్టి పెట్టినట్లు రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది.తోడు కేబినెట్ భేటీ జరగకపోవడం, ప్రధానిని రాష్ట్రపతిని కలవడం, బీజేపీ, కేంద్ర ప్రభుత్వ ముఖ్యుల వరుస సమావేశాల నేపథ్యంలో ఏదో జరగబోతుంది అంటూ రాజకీయంగా పెద్ద ఎత్తున ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఊహాగానాలకు మరింత ఊతమిచ్చేలా కేబినెట్ జరగకపోగా వచ్చేవారం కూడా కేంద్ర కేబినెట్ భేటీ సమావేశం జరగడం లేదని తెలుస్తోంది. కేంద్రంలోని బీజేపీ అగ్ర నేతలు ప్రధానమంత్రి నురంద మోడీ, అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్, జేపీ నడ్డా, బిఎల్ సంతోష్ ఉమ్మడిగా విడివిడిగా సమావేశాలు నిర్వహిస్తున్నారు.రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు ప్రధాని మోదీ. ప్రస్తుతం బీజేపీ జాతీయ అధ్యక్షుడు ఎన్నిక, సంస్థాగతంగా పార్టీలో మార్పులపై దృష్టి సారించిన అధిష్టానం కేబినెట్ పునర్వ్యవస్థీకరణపై కూడా ఆలోచన చేస్తున్నట్లు పార్టీలో చర్చ జరుగుతుంది. కేబినెట్, పార్టీ వ్యవస్థాగత పునర్ వ్యవస్థీకరణలో భాగంగా కొందరు యువ నేతలకు కీలక బాధ్యతలు అప్పజెప్పవచ్చంటూ బీజేపీ వర్గాల్లో చర్చలు జరుగుతున్నాయి. రానున్న బీహార్, పశ్చమ బెంగాల్, తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా ఆయా రాష్ట్రాల నేతలకు కేంద్ర కేబినెట్‌లో చోటు కల్పించే అవకాశం వుందని భావిస్తున్నారు. ఇంతకాలం తమిళనాడు బీజేపీ అధ్యక్షుడిగా పనిచేసిన అన్నామలైను కేంద్ర కేబినెట్‌లోకి తీసుకుంటారని ఇప్పటికే విస్తృతంగా ప్రచారం జరుగుతుంది.బీజేపీ సంస్థాగత ఎన్నికల్లో భాగంగా వచ్చే వారం నూతన బీజేపీ జాతీయ అధ్యక్ష ప్రకటన ఉండే అవకాశం ఉంది. ఇప్పటివరకు 14 రాష్ట్రాలకు బీజేపీ రాష్ట్రశాఖ అధ్యక్షుల ప్రకటన పూర్తయింది. జాతీయ అధ్యక్షుడి ఎంపికకు ముందే కనీసం మరో ఐదు లేదా ఆరు రాష్ట్రాల అధ్యక్షులను ప్రకటించే అవకాశం ఉంది. పార్టీ అధ్యక్షులను నియమించాల్సిన రాష్ట్రాల్లో మధ్య ప్రదేశ్, గుజరాత్, ఉత్తర ప్రదేశ్, కర్నాటక, పశ్చిమ బెంగాల్, మహారాష్ట్ర, హర్యానా, ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణా సహా పలు రాష్ట్రాలున్నాయి. పార్టీ బలోపేతంలో భాగంగా బీజేప జాతీయ ప్రధాన కార్యదర్శులు, ఉపాధ్యక్షులుగా యువ నాయకత్వాన్ని ప్రోత్సహించే అవకాశం ఉన్నట్లుగా తెలుస్తోంది.మరోవైపు పశ్చిమ బెంగాల్ ముర్షిదాబాద్ లో హింస కారణంగా రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన దిశగా కేంద్రం అడుగులు అవకాశం అంటూ పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతుంది..దీనితో పాటు రాష్ట్రాల అసెంబ్లీలు ఆమోదించి, పంపించిన బిల్లులు విషయంలో గవర్నర్లు, రాష్ట్రపతి ఆమోదం తెలిపే విషయంలో ఇటీవల సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో తదుపరి ఏ విధంగా ముందుకు వెళ్ళాలన్న దానిపైనా కేంద్ర ప్రభుత్వ, బీజేపీ ముఖ్యులు చర్చిస్తున్నట్లు సమాచారం.!

# త్వరలో భారత్‌కు ఎలాన్ మస్క్..

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వంలో కీలక డోజ్ శాఖ అధిపతిగా వ్యవహరిస్తున్న టెక్ టైకూన్, టెస్లా బాస్ ఎలాన్ మస్క్ భారత పర్యటనకు రాబోతున్నారు. ఈ విషయాన్ని ఆయనే స్వయంగా ఎక్స్ వేదికగా ప్రకటించారు. భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ శుక్రవారం ఎలాన్ మస్క్‌తో ఫోన్‌లో మాట్లాడిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఇవాళ టెస్లా బాస్ నుంచి ఈ ప్రకటన రావడం విశేషం. 'ప్రధాని మోదీతో మాట్లాడటం గౌరవంగా ఉంది. ఈ ఏడాది చివర్లో భారతదేశాన్ని సందర్శించడానికి నేను ఆసక్తిగా ఎదురుచూస్తున్నాను' అంటూ ఎక్స్‌లో రాసుకొచ్చారు. ప్రస్తుతం ఈ పోస్ట్ వైరల్‌గా మారింది.



## కూతురి మామతో మహిళ పరార్

**లక్నో :** అలీగఢ్‌కు చెందిన మహిళ తన కూతురికి కాబోయే భర్తతో పరారైన ఘటన మరవకముందే, ఉత్తరప్రదేశ్‌లోని బదాయూలో దీనిని తలదన్నే ఘటన వెలుగులోకి వచ్చింది. మమత అనే 43 ఏళ్ల మహిళ తన కూతురి మామ శైలేంద్ర(46) అలియాస్ బిల్లుతో పరారైంది. వివరాల ప్రకారం.. మమత భర్త సునీల్ కుమార్ ట్రక్ డ్రైవర్‌గా పనిచేస్తూ నెలలో ఒకటి రెండుసార్లు మాత్రమే ఇంటికి వస్తుండేవాడు. ఈ మధ్యకాలంలో సునీల్ ఇంట్లో లేని సమయంలో మమత తరచుగా శైలేంద్రను ఇంటికి పిలిపించుకునేదని, అతడితో సంబంధం కొనసాగించిందని కుటుంబ సభ్యులు తెలిపారు. మూడు రోజులకోసారి శైలేంద్ర తమ ఇంటికి వచ్చేవాడని, దీంతో తాము రూమును మార్చుకోవాల్సి వచ్చేదని మమత కుమారుడు ఆవేదన వ్యక్తం చేశాడు. ఇప్పుడు వాళ్లిద్దరూ కలిసి టెంపోలో పారిపోయారని తెలిపాడు.తాను కుటుంబ పోషణ కోసం బయటే ఎక్కువ గడపాల్సి వచ్చేదని, క్రమం తప్పకుండా భార్య మమతకు డబ్బులు పంపుతుండేవాడినని, అయితే ఆమె మాత్రం శైలేంద్రతో అక్రమ సంబంధం పెట్టుకుందని ఆరోపించాడు. డబ్బు, బంగారంతో తీసుకొని అతనితో వెళ్లిపోయిందని వాపోయాడు. మహిళ పొరుగింటివారు కూడా సునీల్ ఎక్కువగా ఇంటికి వచ్చేవాడు కాదని, ఈ క్రమంలో శైలేంద్ర తరచూ మమత ఇంటికి వచ్చి వెళ్తూ ఉండేవాడని, బంధువు కావడంతో ఎవరూ అనుమానించలేదని తెలిపారు. ఈ ఘటనపై సునీల్ కుమార్ పోలీసులకు రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. కాగా, 43 ఏళ్ల మమతకు నలుగురు పిల్లలు ఉన్నారు. వారిలో ఒకమ్మాయికి 2022లో వివాహమైంది. ఈ క్రమంలో కుమార్తె మామ శైలేంద్ర తో సంబంధం పెంచుకున్న మమత అతడితో వివాహేతర సంబంధం పెట్టుకుంది. ఇద్దరూ ఒకరిని విడిచి ఒకరు ఉండలేని స్థితికి చేరుకోవడంతో పరారైనట్టు తెలుస్తోంది.

## పుష్ప స్టెప్స్ వేసిన అరవింద్ కేజ్రీవాల్


**న్యూఢిల్లీ :** ఢిల్లీ మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ ఇంట పెళ్లి సందడి నెలకొంది. ఆయన కుమార్తె హర్షితా కేజ్రీవాల్ వివాహం సంభవ్ జైన్‌తో ఘనంగా జరిగింది. ఈ వేడుకకు పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్, ఢిల్లీ మాజీ డిప్యూటీ సీఎం మనీశ్ సిసోదియా, ఆప్ సీనియర్ నేతలు, సన్నిహితులు హాజరయ్యారు. ఈ వేడుక సందర్భంగా పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్ బాంగ్రా నృత్యంతో అలరించగా, కేజ్రీవాల్ తన భార్య సునీతాతో కలిసి 'పుష్ప 2' పాటకు స్టెప్పులు వేశారు. 'పుష్ప 2' పాటకు కేజ్రీవాల్ స్టెప్పులు వేసిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.అయితే ఢిల్లీలోని ఓ హోటల్‌లో హర్షిత-సంభవ్ వివాహ వేడుక జరిగింది. ఈ సందర్భంగా ఢిల్లీ మాజీ సీఎం కేజ్రీవాల్ తన సతీమణి సునీతతో కలిసి డ్యాన్స్ చేశారు. హీరో అల్లు అర్జున్-రష్మిక మందన నటించిన బ్లాక్‌బాస్టర్ మూవీ 'పుష్ప-2'సినిమాలోని 'సూసేకీ'అనే హిందీ వెర్షన్ పాటకు కేజ్రీవాల్ దంపతులు స్టెప్పులు వేశారు. వీరే కాకుండా ఈ వేడుకలో పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్ కూడా డ్యాన్స్‌లు చేశారు. వీరిద్దరి డన్యాన్స్‌లకు సంబంధించిన వీడియోలు ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారాయి.

## ఇటలీ ప్రభుత్వం కీలక నిర్ణయం



**ఇటలీ :** ఇటలీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. దేశంలోనే తొలిసారి జైల్లో ఖైదీలకు 'ఏకాంత గదుల'ను అందుబాటులోకి తెచ్చింది. ములాఖత్ సమయంలో తమ భాగస్వాములతో ఖైదీలు ఈ గదుల్లో ఏకాంతంగా గడపొచ్చు. ఖైదీలు తమ భాగస్వాములను ప్రైవేటుగా కలుసుకునే హక్కు ఉందని అక్కడి న్యాయస్థానం ఇచ్చిన తీర్పు నేపథ్యంలో ప్రభుత్వం ఈ వెసులుబాటు కల్పించింది. ఉత్తర ఇటలీలోని అస్టి కారాగారంలో ఉన్న ఓ ఖైదీ తాను మానసికంగా ఎంతో కుంగిపోయి ఉన్నానని, తన భార్యతో శారీరకంగా కలిసేందుకు అనుమతించాలంటూ కోర్టులో పిటిషన్ వేశాడు. అయితే అతని పిటిషన్ తిరస్కరణకు గురైంది. దీంతో అతను ఆ దేశ సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించాడు. అక్కడ అతనికి అనుకూలంగా తీర్పు వచ్చింది. ఖైదీలు తమ భాగస్వాములను ప్రైవేటుగా కలుసుకునే హక్కు ఉందని న్యాయస్థానం తీర్పు చెప్పింది. వాటిని అడ్డుకోవాలని చూడొద్దని జైళ్ల శాఖను ఆదేశించింది. యూరోపియన్ దేశాల్లో చాలా వరకూ ఖైదీల కోసం ఏకాంత గదులు ఇప్పటికే అందుబాటులో ఉన్నాయని ఈ సందర్భంగా కోర్టు పేర్కొంది.కోర్టు తీర్పుతో ఆ దేశ న్యాయ మంత్రిత్వ శాఖ గత వారం కీలక మార్గదర్శకాలు జారీ చేసింది. ఖైదీలను తమ భాగస్వాములతో ఏకాంతంగా గడిపేందుకు అనుమతించాలని పేర్కొంది. అంతేకాదు, సదరు గదిలో మంచం, టాయిలెట్ వంటి సౌకర్యాలు ఉండేలా చర్యలు తీసుకోవాలని పేర్కొంది. ఖైదీలు తమ భాగస్వాములతో ఏకాంతంగా గడిపేందుకు రెండు గంటలు సమయం ఇవ్వాలని పేర్కొంది.ఇటలీ వ్యాప్తంగా జైళ్లలో 62 వేల కంటే ఎక్కువ మంది ఖైదీలు ఉన్నారు. ఇది జైళ్ల సామర్థ్యం కంటే 21 శాతం ఎక్కువ. అంతేకాదు తరచూ ఖైదీలు బలవన్మరణాలకు పాల్పడుతున్న ఘటనలు ఇటీవలే పెరిగిపోయాయి. అందుకు మానసిక ఒత్తిడే కారణంగా తెలుస్తోంది. ఈ నేపథ్యంలో ఖైదీల మానసిక పరిస్థితిని అర్థం చేసుకున్న కోర్టు తాజాగా తీర్పు వెలువరించింది. కోర్టు తీర్పుతో శుక్రవారం నుంచి ఖైదీల కోసం మొట్టమొదటి 'సెక్స్ రూమ్' ప్రారంభమైంది. సెంట్రల్ ఉంబ్రియా ప్రాంతంలోని జైలులో ఓ ఖైదీని అధికారులుఏ 'సెక్స్ రూమ్'కు అనుమతించారు. కాగా, ఫ్రాన్స్, జర్మనీ, స్పెయిన్, నెదర్లాండ్స్, స్వీడన్ లాంటి యూరప్ దేశాల్లో ఖైదీల కోసం జైల్లలో ఈ తరహా ఏర్పాట్లు ఎప్పటి నుంచో ఉన్నాయి.

## మే 2న కేదార్‌నాథ్, మే 4న బద్రీనాథ్ ఆలయాలు ఓపెన్



జ్యోతిర్లింగ క్షేత్రమైన కేదార్‌నాథ్ ఆలయాన్ని మే2వ తేదీన ఓపెన్ చేయనున్నారు. ఈ విషయాన్ని బద్రీనాథ్ - కేదార్‌నాథ్ ఆలయ కమిటీ వెల్లడించింది. చార్‌ధామ్ యాత్ర లో భాగంగా కేదార్‌నాథ్ ఆలయ ద్వారాలను మే 2 ఉదయం తెరవనున్నట్లు వెల్లడించారు. ఇక బద్రీనాథ్ ఆలయాన్ని మే 4 నుంచి భక్తుల కోసం తెరవనున్నట్లు వెల్లడించారు. పరమేశ్వరుడి పవిత్ర ఆలయాలైన 12 జ్యోతిర్లింగాల్లో కేదార్‌నాథ్, బద్రీనాథ్ ఆలయాలు కూడా ఉన్నాయి. చార్‌ధామ్ యాత్రలో ఈ దేవాలయాలు సందర్శన భాగంగా ఉంటాయి. ఏటా దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి లక్షల మంది భక్తులు కేదార్‌నాథ్, బద్రీనాథ్ ఆలయాలను సందర్శించి పరమేశ్వరుడ్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేస్తుంటారు. అయితే ఏటా శీతాకాలం ప్రారంభం కాగానే ఈ ఆలయాలను మూసివేస్తారు. ఆ సమయంలో ఆలయాలు మొత్తం మంచుతో కప్పుకుపోయి ఉంటాయి. తిరిగి వేసవిలో ఈ ఆలయాల తలుపులు తెరుస్తారు. ఇక చార్‌ధామ్ యాత్ర ఈ నెల 30 నుంచి ప్రారంభమవుతుంది. భక్తులు యమునోత్రి, గంగోత్రి, కేదార్‌నాథ్, బద్రీనాథ్‌లను సందర్శిస్తారు. ఈ యాత్ర నేపథ్యంలో గంగోత్రి, యమునోత్రి ఆలయాలను ఈ నెల 30 నుంచి తెరవనున్నారు.

# తెలంగాణలో డ్రైపోర్ట్

-మొదటిపేజీ తరువాయి

పెట్టుబడులు రావాలి.. పరిశ్రమలు పెరగాలి. ఉద్యోగ ఉపాధి అవకాశాలు పెంచాలనేదే ప్రభుత్వ ఉద్దేశం. రాష్ట్ర అభివృద్ధిలో అందరి సహకారం అవసరం. మీ తోడ్పాటుతో ప్రపంచంతోనే మనం పోటీ పడొచ్చు. ఆలోచనలను రాష్ట్ర ప్రభుత్వంతో పంచుకోండి. సొంత ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకోవడంలో ఉన్న ఆనందం మీకు తెలుసు" అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు

**జపాన్ సంస్థలతో ఎంవోయూ**

తెలంగాణ యువతకు జపాన్‌లో ఉద్యోగాల కల్పన కోసం 2 సంస్థలతో ఇక్కడి ప్రభుత్వం ఎంవోయూ కుదుర్చుకుంది. జపాన్‌లోని టీఈఆర్ఎన్, రాజ్ గ్రూప్ ఏజెన్సీలతో సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో టామ్‌కామ్ ఒప్పందం చేసుకుంది. దీని ప్రకారం వచ్చే రెండేళ్లలో జపాన్‌లోని హెల్త్‌కేర్, ఇంజినీరింగ్, ఆతిథ్య, నిర్మాణరంగాల్లో 500 మందికి ఉద్యోగాలు లభించనున్నాయి.

జపాన్‌లో అదరగొట్టిన రేవంత్

జపాన్ పర్యటనలో భాగంగా తెలుగు సమాఖ్య నిర్వహించిన కార్యక్రమానికి.. ముఖ్య అతిథిగా హాజరై సీఎం మాట్లాడారు. తెలంగాణ ఐటీ, ఫార్మా రంగంలో ప్రగతి సాధించిందన్నారు. తెలంగాణలో డ్రై పోర్ట్ ఏర్పాటు చేయబోతున్నామని తెలిపారు. ప్రపంచంతో పోటీ పడేలా తెలంగాణ అభివృద్ధి చేసుకుందామని సీఎం అన్నారు. మూసీ ప్రక్షాళనకు బీజేపీ, బీఆర్ఎస్ అడ్డుపడుతోందని మరోసారి ఫైరయ్యారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. గుజరాత్‌లో మోడీ సబర్మతి రివర్ ఫ్రంట్ కట్టుకుండు.. ప్రయాగరాజ్‌లో గంగానది ఒడ్డున రివర్ ఫ్రంట్ ఉంది.. మరి తెలంగాణలో మూసీ ప్రక్షాళన కావొద్దా?



అని ప్రశ్నించారు. నీరు మన సంస్కృతి, అభివృద్ధికి ప్రతీక అన్నారు సీఎం.నాలాల ఆక్రమణలు తొలగించొద్దా? చెరువు మధ్యలో నిర్మాణాలు కూల్చకుంటే.. రేపు ప్రకృతి క్షమిస్తుందా? అని ప్రశ్నించారు. మూసీ అభివృద్ధికి అడ్డుపడేదే ఃఖీ–ఃఏఖ అన్నారు. ఢిల్లీ పరిస్థితి చూసి మనం గుణపాఠం నేర్చుకోవాలని సీఎం అన్నారు. మూసీ ప్రక్షాళన, మెట్రో విస్తరణ, ఆర్ ఆర్ ఆర్ రేడియల్ రోడ్స్ తెలంగాణ పురోగతికి కీలకం అని పేర్కొన్నారు. తెలంగాణ అభివద్ధికి అందరి సహకారం అవసరం అని సీఎం వెల్లడించారుకాగా.. టోక్యోలో సీఎం టూర్ ముగిసింది. పర్యటనలో భాగంగా.. టోక్యోలో పలు కంపెనీలతో కీలక ఒప్పందాలు కుదుర్చుకున్నారు. భారీ పెట్టుబడులు ఆకర్షించేలా సీఎం పర్యటన కంటిన్యూ అవుతోంది. సాంకేతిక సహకారంపై వరుస చర్చలు, సమావేశాలతో బిజీబిజీగా గడుపుతున్నారు రేవంత్ రెడ్డి. ఇవాళ మౌంట్ ఫుజి, అరకురయామా పార్కులను సందర్శించి, ఓసాకాకు బయల్దేరుతారు. రేపు కిటాక్యూషు మేయర్‌తో సమావేశమవుతారు.జపాన్‌లో సీఎం రేవంత్ మరో రెండు కీలక ఒప్పందాలు కుదుర్చుకున్నారు. హైదరాబాద్‌లో ఏఐ డేటా సెంటర్ క్లస్టర్ ఏర్పాటుకు ఎన్టీటీ డేటా, నెయిసా నెట్ వర్క్స్ సంయుక్తంగా ముందుకొచ్చాయి. తెలంగాణ ప్రభుత్వంతో కలిసి దాదాపు 10 వేల 500 కోట్ల పెట్టుబడితో ఈ క్లస్టర్ ఏర్పాటు చేసేందుకు ఓూజ కుదుర్చుకున్నాయి. మరోవైపు రుద్రారంలో తోషిబా కొత్త ఫ్యాక్టరీ ఏర్పాటుకు ముందుకొచ్చింది. 562 కోట్ల రూపాయల పెట్టుబడికి ఒప్పందం కుదిరింది. దీంతో తెలంగాణలో ఖఆఎ సర్జ్ అరెస్టర్స్ ఫ్యాక్టరీ ఏర్పాటు కానుంది.టోక్యోలో జరిగిన ఉన్నత స్థాయి సమావేశంలో ఈ పెట్టుబడుల ఒప్పందం కుదిరింది. సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో ఎన్టీటీ డేటా, నెయిసా నెట్‌వర్క్స్ ప్రతినిధులు ఈ ఒప్పందంలో పాల్గొన్నారు. దేశంలో అతిపెద్ద ఏఐ కంప్యూట్ మౌలిక సదుపాయం అందుబాటులోకి రానుంది. 25,000 ఉఖజలతో దేశంలోనే అత్యంత శక్తివంతమైన ఏఐ సూపర్ కంప్యూటింగ్ మౌలిక సదుపాయాలను సమకూరుస్తుంది. దేశంలో తెలంగాణను ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రాజధానిగా మార్చాలనే లక్ష్యానికి అనుగుణంగా ఈ ప్రాజెక్టు రూపు దిద్దుకుంటుంది.500 మెగావాట్ల వరకు గ్రిడ్, పునరుత్పాదక విద్యుత్తు మిశ్రమంతో ఈ క్లస్టర్ నిర్వహిస్తారు. లిక్విడ్ ఇమ్మర్షన్ వంటి అత్యాధునిక కూలింగ్ టెక్నాలజీలను అవలంబిస్తారు. ఈ ప్రాజెక్టును అత్యున్నత ఎన్విరాన్‌మెంటల్, సోషల్, గవర్నెన్స్ ప్రమాణాలతో అభివృద్ధి చేస్తారు. ఈ క్యాంపస్ తెలంగాణలోని విద్యా సంస్థల భాగస్వామ్యంతో ఏఐ ప్రతిభను పెంపొందిస్తుంది. రాష్ట్ర డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మిషన్‌కు దోహదం చేస్తుంది.

# ప్రాంతీయ భాషల్లో ఇంజనీరింగ్...

**హైదరాబాద్ :** గతంలో ఎంబీబీఎస్ పాఠ్యపుస్తకాలు, మెడికల్ విద్యను ప్రాంతీయ భాషల్లో ప్రవేశ పెట్టిన కేంద్ర ప్రభుత్వం ఇప్పుడు ఇంజినీరింగ్ విద్యలోనూ పలు మార్పులు చేసేందుకు కసరత్తు చేస్తుంది. ఇందులో భాగంగా ఇంజనీరింగ్ డిప్లొమా, డిగ్రీ కోర్సులకు సంబంధించిన పాఠ్యపుస్తకాలను ప్రాంతీయ భాషల్లో అందించడానికి అఖిల భారత సాంకేతిక విద్యా మండలి (ఏఐసీటీఈ) చర్యలు చేపడుతోంది. స్థానిక భాషల్లో ఇంజినీరింగ్ పాఠ్య పుస్తకాలను అందించడానికి కసరత్తు చేస్తోంది. వివిధ విభాగాల్లో ఇప్పటికే కార్యచరణ ప్రారంభించారు కూడా. తద్వారా ప్రాథమిక, హైస్కూల్ విద్యను మాతృభాషలో చదువుకుని ఇంజినీరింగ్‌లో ఆంగ్లమాధ్యమం తో ఇబ్బందులు పడుతున్న వారు స్థానిక భాషలోనే చదువుకుని అర్థం చేసుకునేందుకు వీలుకల్పిస్తోందని ఓ ఇంటర్వ్యూలో ంఎఉఇ చైర్మన్ ప్రొఫెసర్ టీజీ సీతారాం తెలిపారు. మొదటి, రెండవ సంవత్సరం ఇంజనీరింగ్ డిప్లొమా, డిగ్రీ కోర్సులకు సంబంధించిన దాదాపు 600 పాఠ్యపుస్తకాలను ఇప్పటికే 12 ప్రాంతీయ భాషలలో తయారు చేసి అప్‌లోడ్ చేశామని చెప్పారు. వీటిలో హిందీ, అస్సామీ, బెంగాలీ, గుజరాతీ, కన్నడ, మలయాళం, మరాఠీ, ఒడియా, పంజాబీ, తమిళం, తెలుగు, ఉర్దూ భాషల్లో కూడా పాఠ్యపుస్తకాలు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. మూడవ, నాల్గవ సంవత్సరం పాఠ్యపుస్తకాలు త్వరలోనే పూర్తి చేయనున్నట్లు ఆయన తెలిపారు. 2026 డిసెంబర్ నాటికి 12 భారతీయ భాషల్లో పూర్తి స్థాయిలో ఇంజినీరింగ్ డిప్లొమా, డిగ్రీ కోర్సుల్లో పాఠ్యపుస్తకాలను ప్రవేశపెట్టనున్నట్లు వెల్లడించారు. దీంతో త్వరలోనే హిందీ, అస్సామీ, బెంగాలీ, గుజరాతీ, కన్నడ, మలయాళం, మరాఠీ, ఒడియా, పంజాబీ, తమిళం, తెలుగు, ఉర్దూ.. మొత్తం 12 ప్రాంతీయ భాషల్లో బోధనకు ప్రణాళిక సిద్ధం చేసింది. ఇప్పటికే మొదటి, రెండో సంవత్సరానికి సంబంధించిన పుస్తకాల రూపకల్పనలో నిమగ్నమయింది. సాంకేతిక విద్యా వ్యవస్థలో భాషా అవరోధాన్ని నివారించడానికి ఏఐసీటీఈ గతంలోనే ప్రాంతీయ భాషలో ఇంజినీరింగ్ విద్యను ప్రవేశపెట్టింది. దేశ వ్యాప్తంగా 18 ఇంజినీరింగ్ కళాశాలల్లో బీటెక్ ప్రోగ్రామ్ కోసం 11 ప్రాంతీయ భాషల్లో 1140 సీట్లను ఏఐసీటీఈ ఆమోదించింది. తొలి ఏడాది 2021?22లో కేవలం 233 సీట్లు, ఆ తర్వాత ఏడాది 2022?23లో 683 సీట్లు, 2023 24లో 928 సీట్లలో విద్యార్థులు చేరారు.ఇంజినీరింగ్‌లో సివిల్, మెకానికల్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్, కంప్యూటర్ సైన్స్ వంటి కోర్సుల్లో ప్రాంతీయ భాషల్లో పాఠ్య పుస్తకాలను ఏఐసీటీఈ రూపొందిస్తోంది. ఈ పుస్తకాలను స్థానిక భాషల్లో వేగంగా తర్జుమా చేసేందుకు కృత్రిమమేధ సాయాన్ని తీసుకుంటోంది. దాదాపు 80 శాతం కచ్చితత్వంతో 10 నిమిషాల్లో పుస్తకాన్ని తర్జుమా చేస్తోంది. మిగిలిన 20 శాతం తప్పొప్పులను నిపుణులు సరిదిద్దుతున్నారు. భారత రాజ్యాంగంలో 22 గుర్తింపు పొందిన భాషలు ఉన్నప్పటికీ, నిధుల పరిమితుల కారణంగా ప్రస్తుత దృష్టి 12 ప్రధాన భాషల్లో మాత్రమే అనువదిస్తోంది. అయితే ఈ చొరవ తప్పనిసరి కాదని, వారి మాతృభాషలో చదువుకోవడంలో మరింత సౌకర్యంగా ఉన్న విద్యార్థులకు ఇది ఒక ఆప్షన్ మాత్రమేనని సీతారాం అంటున్నారు. కెనడా, స్విట్జర్లాండ్ దేశాలు ఫ్రెంచి, జర్మన్ వంటి స్థానిక భాషల్లో ఉన్నత విద్యను అందిస్తున్నాయని, ఇదే బాటలో రష్యా, చైనా, జపాన్ కూడా ఉన్నట్లు తెలిపారు. ఈ ప్రయత్నం గ్రామీణ ప్రాంతాలకు చెందిన విద్యార్థులకు ఇంజినీరింగ్ విద్యను మరింత అందుబాటులోకి తేవడానికి దోహదం చేస్తుందని ంఎఉఇ చైర్మన్ ప్రొఫెసర్ టీజీ సీతారాం వివరించారు.

## భాగ్యనగరంలో భారీగా పెరిగిన కాస్ట్ ఆఫ్ లివింగ్

# కనీసం రూ.30 వేలు

**హైదరాబాద్ :** ప్రాథమిక విద్య పూర్తి అయిన తర్వాత ఉన్నత విద్యా కోసం చాలామంది విద్యార్థులు పట్టణాలకు లేదా నగరాలకు వెళుతూ ఉంటారు. పట్టణాల్లో చదువు పూర్తి చేసుకున్న వారు ఉపాధి కోసం నగరాలకు వెళుతూ ఉంటారు. తెలంగాణలో ఏ మూలనో ఉన్న వారు సైతం హైదరాబాదులో జీవించాలని కోరుకునే వారు ఎక్కువగానే ఉన్నారు. ఎందుకంటే హైదరాబాదులో ఏదో ఒక పని చేసుకుంటూ ఉపాధి పొందవచ్చుని.. అలాగే డబ్బు బాగా సంపాదించవచ్చని అనుకుంటారు. అయితే ప్రస్తుత కాలంలో జీతాలతో పాటు.. ఖర్చులు కూడా బాగానే పెరుగుతున్నాయి. ముఖ్యంగా ఇంటి అద్దె విషయంలో తడిసి మోపెడ అవుతుందని ఇక్కడకి వలస వచ్చిన వారు చెబుతున్నారు. వచ్చే జీవితంలో సగం వరకు ఇంటి అద్దె చెల్లించడానికి సరిపోతుందని కొందరు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇటీవల ఇన్ఫో మెన్స్ ఆన్లైన్ మీడియా స్టార్ టాప్ ఇన్ఫర్మేషన్ ప్లాట్ ఫామ్ ఓ సర్వే నిర్వహించింది. హైదరాబాదులో లివింగ్ కాస్ట్ ఎలా ఉంది? అనే దానిపై రీసెర్చ్ చేసి వివరాలను బయటపెట్టింది. ఈ పరిశోధనలో భాగంగా మొత్తం దేశవ్యాప్తంగా 10 ప్రధాన నగరాలను




ఎంచుకుంది. ఇందులో ముంబై రూము 35, 887 తో మొదటి స్థానంలో ఉండగా.. జైపూర్ 27,813 తో చివరి స్థానంలో నిలిచింది. హైదరాబాదు ఆరవ స్థానంలో నిలిచింది. హైదరాబాదులో జీవించాలంటే నెలకు కనీసం 30 నుంచి 50 వేల వరకు ఖర్చు అవుతుందని ఈ సంస్థ తెలిపింది. ఇందులో ప్రధానంగా అద్దె ఇంటికి రూ.8, 000 చెల్లించాల్సిందే. ఇది కూడా సింగిల్ రూమ్ మాత్రమే. కాస్త ఫ్లెక్సిబుల్ రూమ్ కావాలంటే కనీసం రూపం 15 వేల వరకు అవుతుంది. ఇక కిరాణా ఖర్చులు, రవాణా ఖర్చులు, నిత్యవసరాలు, అదనపు ఖర్చులు కలిపి మొత్తం 31,000 అవుతుందని ఈ సంస్థ తెలిపింది. ఇక పిల్లల స్కూల్ ఫీజులు తోపాటు వైద్య ఖర్చులు అదనంగా భరించాల్సి వస్తుంది. ప్రస్తుతం సామాన్యులు వీటితోనే సతమతమవుతున్నారు. సినిమా లేదా ఇతర వ్యసనాలు ఉంటే మాత్రం ఈ ఖర్చుల్లో కొన్ని మాయం అవుతుంటాయి. ఎందుకంటే ఫ్యామిలీతో కలిసి సినిమాకు వెళ్లాలంటే కనీసం రూ.1500 వరకు అవుతుంది. సామాన్యులు నెలకు ఒక్కసారి సినిమాకు వెళ్లిన కనీసం రూ.2,000 వరకు చెల్లించాల్సిందే.ఇక పార్కులు లేదా ఫంక్షన్ల లాంటి కార్యక్రమాలకు మరింత ఖర్చు అయ్యే అవకాశం ఉంది. అయితే కొందరు వచ్చిన ఆదాయం సరిపోకపోవడంతో అదనంగా అప్పులు చేయాల్సి వస్తుంది. ఇలా బ్యాంకు నుంచి కూడా రుణాలు తీసుకొని జీవితాన్ని గడుపుతున్నారు. అయితే మిగతా ప్రదేశాల్లో కంటే హైదరాబాదులో అన్ని ధరలు పెరిగిపోయాయి. దీంతో సగటు మానవుడు ఇక్కడ జీవించాలంటే కనీసం రూ. 50వేల ఆదాయం వస్తూ ఉండాలి. కానీ చాలామందికి ఆ పరిస్థితి లేదు. ఒకవేళ అంత జీతం వచ్చినా అదనపు అనారోగ్యాలు వచ్చే అవకాశాలు ఉంటున్నాయి. అయితే ఖర్చులను తగ్గించుకొని ప్రయత్నం చేస్తేనే ఆదాయం సరిపోయే అవకాశం ఉంటుందని కొందరు నిపుణులు తెలుపుతున్నారు.

## బీజేపీతో బీఆర్ఎస్ లోపాయికారీ ఒప్పందం

-మొదటిపేజీ తరువాయి

బీజేపీ సర్కార్ ప్రవేశ పెట్టిన బిల్లులకు మద్దతు ఇచ్చింది మీరు కాదా కేటీఆర్, పదేళ్లలో మోదీ తీసుకున్న అనాలోచన నిర్ణయాలన్నింటికీ మద్దతిచ్చిన మీరు ఇప్పుడు కాంగ్రెస్‌ను ప్రశ్నించడం హాస్యాస్పదం. కవితని లిక్కర్ స్కాం నుంచి కాపాడడానికి బీజేపీ కి ఊడిగం చేసిది నిజం కాదా?, బీజేపీకి కట్టు బానిసలా కేటీఆర్ పని చేస్తున్నారు.సంఖ్యా బలం లేని బీజేపీ మీ పార్టీ అండ చూసుకొని పోటీ చేస్తోంది. లోకల్ బాడీ ఎన్నికలో బీజేపీని గెలిపించేందుకే కేటీఆర్ తాపత్రయపడుతున్నారు' అని విమర్శించారు మహేష్ గౌడ్. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితను ఢిల్లీ మద్యం కుంభకోణం నుంచి రక్షించడానికి బీజేపీకి బీఆర్ఎస్ ఊడిగం చేస్తోందని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీని గెలిపించేందుకు కేటీఆర్ తాపత్రయపడుతున్నారని విమర్శించారు. కవిత కోసం కేటీఆర్ బీజేపీకి కట్టుబానిసలా పనిచేస్తున్నారని అన్నారు. సంఖ్యాబలం లేని బీజేపీ... బీఆర్ఎస్ అండ చూసుకొని స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తోందని అన్నారు. పదేళ్లు దోచుకున్న బీఆర్ఎస్ దొంగల ముఠా, కేసుల నుంచి తప్పించుకోవడానికి బీజేపీకి సహకరిస్తోందని ఆరోపించారు. బీఆర్ఎస్ బలహీనతలను ఆసరా చేసుకున్న బీజేపీ తమ రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించుకుంటోందని మండిపడ్డారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు పాలకులు సొంత ప్రయోజనాలకే పెద్ద పీట వేశారని, దీంతో నిధులు ఇవ్వకపోయినా బీజేపీని ప్రశ్నించలేకపోయారని ఆరోపించారు. తద్వారా, రాష్ట్రం అన్ని రంగాల్లో వెనుకబడిందని అన్నారు. బీజేపీ ప్రవేశ పెట్టిన బిల్లులకు బీఆర్ఎస్ పదేళ్లు మద్దతు ఇచ్చిందని అన్నారు. ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ నేతలు ప్రశ్నించడం వారి అజ్ఞానానికి నిదర్శనమని అన్నారు.

## కూటి కోసం కోటి తిప్పలు..

-మొదటిపేజీ తరువాయి

రోజులుగా ఉపాధి హామీ పథకం కూలి పనికి వెళ్తున్నారు. ప్రభుత్వం గతంలో ఐదెకరాల సాగుభూమి ఇచ్చినప్పటికీ.. తలదాచుకునేందుకు ఇల్లు లేదని వాపోయాడు. పలుమార్లు ఇంటి కోసం ఎమ్మెల్యే, కలెక్టర్‌కు దరఖాస్తు సమర్పించినా.. ప్రయోజనం లేకుండా పోయిందన్నాడు. గతంలో గుస్సాడీ రాజుకు ఇచ్చిన గౌరవం మాదిరిగానే.. తనను గుర్తించి ఆదుకోవాలని, నెలనెల 'ఆసరా' పింఛను అందించాలని ఆయన విజ్ఞప్తి చేశాడు.

**కూటి కోసం కోటి తిప్పలు..**

నిర్మల్ జిల్లా ఖానాపూర్ డబుల్ బెడ్‌రూం కాలనీలో.. ఎక్బాల్‌పూర్ గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబాల వారు ప్రదర్శించిన గారడీ ఆకట్టుకుంది. ఎక్బాల్‌పూర్‌లో నక్కలోల్ల (బొందిలోల్ల) కుటుంబాలు కొన్నేళ్లుగా నివసిస్తున్నాయి. కొన్ని రోజులుగా ఖానాపూర్ పట్టణంలోని పలు కాలనీల్లో రాత్రి వేళ గారడీ ప్రదర్శనలతో ఆకట్టుకుంటున్నారు. కాగడాలు ప్రదర్శించడం, రైతు నాగలిని నోటితో ఆపుతూ చేసిన ప్రదర్శనలు అద్భుతంగా ఆకట్టుకున్నాయి.

## ఎస్ఎల్బీసీలో డేంజర్ జోన్‌కు చేరిన సహాయక చర్యలు..

-మొదటిపేజీ తరువాయి

ప్రమాదకరంగా మారాయి. అక్కడికి వెళ్లడానికి అవకాశం లేకుండా పోయింది. ప్రమాదం జరిగిన ప్రదేశంలో చివరనా 45 మీటర్ల వద్ద డేంజర్ జోన్ అంటూ కంచే ఏర్పాటు చేసి సూచిక బోర్డు ఏర్పాటు చేశారు. డేంజర్ జోన్‌లో మిగిలిన ఆరుగురి మృతదేహాలు ఉంటాయని భావిస్తున్నారు. టన్నెల్ లోపల 13.730 కిలోమీటర్ల నుంచి 19.800 కిలోమీటర్ల వరకు కన్వేయర్ బెల్టును పునరుద్ధరించి లోపలి నుంచి మట్టి, బురద, టీబీయం మీషన్ కటింగ్ పరికరాలను బయటకు తరలించారు. డేంజర్ జోన్ ప్రదేశం నుంచి భారీగా పేరుకుపోయిన మట్టి, బురదను కన్వేయర్ బెల్టుద్వారా తరలిస్తున్నారు. ఆ ప్రదేశంలో ఇంకా కొద్దిపాటి బండరాళ్లు, మట్టి, స్టీల్ పరికరాలు ఉండడంతో వాటిని తొలగించారు. లోపలి ఊటనీరు భారీగా వస్తోంది. వస్తున్న నీటిని వస్తున్నట్లుగా భారీ సామర్థ్యంగల మోటర్ల ద్వారా బయటకు తరలించే ప్రక్రియ నిరంతరం కొనసాగుతుంది. డేంజర్ జోన్ వరకు రెండు, మూడు రోజుల్లో సహాయక చర్యలు పూర్తి చేయనున్నారు. డేంజర్ జోన్ ఆవతల పరిస్థితి ఏమిటనేది ప్రభుత్వ నిర్ణయం బట్టి ఉంటుంది. టన్నెల్ ప్రత్యేక అధికారి శివశంకర్ లోతేటి శనివారం టన్నెల్ లోపలికి సహాయక చర్యలు పరిస్థితి గమనించారు.

**24న తదుపరి సహాయక చర్యలపై సమావేశం?**

టన్నెల్ లోపల సహాయక చర్యలు తుదిదశకు చేరుకోవడంతో మిగిలిన డేంజర్ జోన్ ప్రదేశంలో సహాయక చర్యలు ప్రారంభించేందుకు ఈ నెల 24న ఉన్నతాధికారులు, ప్రభుత్వం నియమించిన ప్రత్యేక కమిటీ సమావేశం అవుతున్నట్లు సమాచారం. ఈ సమావేశంలో డేంజర్ ప్రదేశంలో తవ్వకాలు జరుపడమా? లేక బ్లాస్టింగ్ విధానమా? ప్రభుత్వ నిర్ణయం బట్టి తదుపరి సహాయక చర్యలు చేపట్టనున్నారు.

24న టెక్నికల్ కమిటీ, సహాయక చర్యలు కొనసాగిస్తున్న ఉన్నతాధికారులతో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించనున్నట్లు తెలిసింది. అయితే ప్రమాదం జరిగిన ప్రదేశంలో పై నుంచి గుట్టను తొలగించడమా? అనేది అధికారులు ఆలోచిస్తున్నట్లు సమాచారం.

## ఉదయం వక్కపూత... సాయంత్రం కుండపూత

**హైదరాబాద్ :** తెలంగాణ వాతావరణం చాలా వైవిధ్యంగా మారుతోంది. శుక్రవారం ఉదయం నుంచి సూర్యుడు నిప్పులు కురిపించాడు. సాయంత్రానికి వరుణుడు వచ్చి వడగళ్ల వానతో వాతావరణాన్ని చల్లబరిచాడు. హైదరాబాద్‌లోని కొన్ని ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం నగరాన్ని ముంచేసింది. చాలా ప్రాంతాల్లో భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. విద్యుత్‌కు అంతరాయం ఏర్పడింది. ఆఫీస్‌ల నుంచి వచ్చే టైం కావడంతో జనం ఇబ్బంది పడ్డారు. హైదరాబాద్‌లోని మాదాపూర్, జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, పంజాగుట్ట, ఖైరతాబాద్, అమీర్‌పేట్, ఎస్ఆర్‌నగర్, ఫిలింనగర్, గచ్చిబౌలి, అత్తాపూర్, నార్సింగి, కోకాపేట్, కోఠి, నాంపల్లి, అబిడ్స్ ఎల్బీనగర్, దిల్‌సుఖ్‌నగర్, రాజేంద్రనగర్, అంబర్‌పేట్, ఉప్పల్, సికింద్రాబాద్, కాచిగూడ, నారాయణగూడ, చిక్కడపల్లి, హయత్‌నగర్ వర్షం కుమ్మేసింది. దాదాపు హైదరాబాద్ వ్యాప్తంగా అరగంటపాటు వర్షం కురిసింది. ఈ వర్షంతో మహానగరం అతలాకుతలమైపోయింది. ఉరుములు మెరుపులు, ఈదురుగాలు?లతో కూడిన వర్షం వణికించింది. బస్సులు, కార్లు, వాహనాలు ఎక్కడివక్కడే ఆగిపోయాయి. దీంతో భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. పలు ప్రాంతాల్లో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోయాయి. చెట్లు పడటంతో మరికొన్ని ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. లోతట్టు ప్రాంతాల్లో భారీగా నీరు చేరింది. వర్షం జోరుగా పడటంతో అధికారులు చేపట్టే సహాయక చర్యలకు కూడా త్వరగా పూర్తి కాలేదు. వర్షం తగ్గిన తర్వాత పనులు పూర్తి చేశారు. హైదరాబాద్‌లోనే కాకుండా తెలంగాణలో చాలా జిల్లాల్లో జోరువానలు కురిశాయి. సిద్దిపేట, ఆదిలాబాద్, కరీంనగర్, నిజామాబాద్, కొమరంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, జగిత్యాల, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, నాగర్ కర్నూల్ జిల్లాల్లో వడగళ్లవాన ప్రజలను భయపెట్టింది. ఈ అకాల వర్షం రైతులకు తీవ్ర నష్టం కలిగిస్తోంది. గత నెల రోజు నుంచి రోజూ ఏదో ప్రాంతంలో కురుస్తున్న వడగళ్ల వాన పంటలకు నష్టాన్ని కలిగిస్తోంది. మహారాష్ట్ర నుంచి అంతర్గత కర్ణాటక, రాయలసీయ, తమిళనాడు మీదుగా గల్ఫ్ మన్నార్ వరకు ఏర్పడిన ద్రోణి ఈ వాతావరణానికి కారణమవుతోంది. మరో మూడు రోజులు తెలంగాణలో ఇలాంటి పరిస్థితే ఉంటుంది. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఎండులు ఠారెత్తిస్తాయి. సాయంత్రానికి ఉరుములు మెరుపులు, పిడుగులు, వడగళ్ల వాన దంచి కొట్టబోతోంది. అందుకే మూడు రోజుల పాటు పలు జిల్లాలకు వాతావరణ శాఖ ఆరెంజ అలర్ట్ జారీ చేసింది. ఆదివారం ఉదయం వరకు ఆరెంజ్ అలర్ట్ జారీ అయిన జిల్లాలు: నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, మహబూబ్ నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల్ జిల్లాల్లో అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది.

# బహుముఖ ప్రజ్ఞాశాలి

ఆయన ప్రజ్ఞ అసామాన్యం. కృషి అనితర సాధ్యం. తెలుగు రచయితగా, తెలుగు సినిమా ఆర్ట్ డైరక్టరుగా, సంపాదకుడుగా, చిత్రలేఖనోపాధ్యాయుడుగా ఏ పని చేసినా అంకిత భావంతో, చిత్తశుద్ధితో, లక్ష్యంతో చేసేవారు. పగటి వేషాలు వేసినా, చిత్రాలను గీసినా, గేయాలు రాసినా, సంపాద కత్వం వహించినా, ప్రసంగాలు చేసినా, విద్యార్థులకు శిక్షణలు ఇచ్చినా, వారిలో సృజనాత్మకత పెంపొందించే కృషి సల్పినా పనిలో లీనమై చేసేవారు. తాతా రమేశ్ బాబు(1960 జనవరి 15 - 2017 ఏప్రిల్ 20) గుంటూరు జిల్లా భట్టిప్రోలు గ్రామంలో 1960 జనవరి 15 వ తేదీన బసవలింగం, బోలెం లక్ష్మీనరసమ్మ దంపతులకు జన్మించారు. ఆయన బాల్యం అంతా కృష్ణా జిల్లా లోనే గడచింది. ఉయ్యూరు, కైకలూరు, మొవ్వ, అవనిగడ్డ లలో తొమ్మిదవ తరగతి వరకూ చదువుకున్నారు. పదవ తరగతి మచిలీపట్టణం జైహింద్ హైస్కూల్ లోనూ, ఇంటర్మీడియట్, డిగ్రీలను ఆంధ్ర జాతీయ కళాశాల లోనూ చదువుకున్నారు. డిగ్రీ ఆఖరి సంవత్సరంలో వుండగా మద్రాసు సినీ పరిశ్రమకు అసిస్టెంట్ ఆర్ట్ డైరెక్టర్‌గా వెళ్ళవలసి వచ్చింది. అందువల్ల డిగ్రీ పూర్తి చేయలేక పోయారు. ఆయనకు చిన్ననాటి నుండి లలిత కళలు అన్నా, ఆటలు అన్నా చాలా ఇష్టం. అయిదారు తరగతుల్లో ఉన్నప్పుడు ఆయన ఈ బాలగేయం రాశారు. ఆ సమయంలోనే "బాల జ్యోతి"లో ఆయన గేయాలు కొన్ని అచ్చయ్యాయి. ఆ వయసులోనే బొమ్మలంటే చాలా ఇష్టం కలిగింది. వేద్దామంటే ఇంట్లో కుంచెల్లాంటివి ఏమీ ఉండేవి కావు. ఓ కర్రతో బొమ్మలు గీసేవారు. అలా చిత్రకళపై పట్టు పెంచుకున్నా ఇప్పటి వరకూ ఆధునిక పద చిత్రాలు, సూక్ష్మచిత్రాలు, 'అభినందన సందేశాల చిత్రాలు... అన్నీ కలిపి లక్షల్లో గీశారు. ఆయన పదవ తరగతి నుంచే గేయాలు రాయటం, నాటకాలు వేయటం మొదలు పెట్టారు. ఆయన రచనలు చాలా దిన, వార పత్రికలలో ప్రచురించ బడేవి. ప్రచురింపబడిన ఆయన పుస్తకాలు, అణువు పగిలింది (కవిత్వం), పిడికిలి (దీర్ఘ కవిత), తాతా రమేశ్ బాబు కథలు, విప్లవ రుతువు (కవిత్వం), తొలిగీతలు, దిద్దు బాటు (బొమ్మలాట), తయారు చేద్దాం (క్రాఫ్ట్ వర్క్), అసలు నిజాం (బొమ్మలాట), నాన్నో పులి (బొమ్మలాట), బొమ్మలాట (బొమ్మలు తయారు చేసి ఆడించటం), శుభాకాంక్షలు (అభినందన పత్రాలు), లయ (ఆకాశవాణి సమీక్షలు), నా దేశం (దీర్ఘ కవిత), తాతా రమేశ్ బాబు చిత్రకళ, బాలబంధు బివి జీవిత చరిత్ర. 2005వ సంవత్సరంలో మచిలీ పట్టణం నుండి వెలువడిన 'జనప్రభ' సాహిత్యమాస పత్రికకు ఆయన సంపాదకుడిగా వ్యవహ రించారు. 2006వ సంవత్సరంలో జాతీయ తెలుగు రచయితల మహాసభలకు ముఖ్య కార్యకర్తగా సేవలను అందించటమే కాక, ఆంధ్ర ప్రదేశ్ అవతరణ స్వర్ణోత్సవాల నేపథ్యంలో యాభై ఏళ్ళ తెలుగు భాష, సంస్కృతి, సాహిత్య వికాసాల సమీక్షగా వెలువడిన నూట పన్నెండు వ్యాసాల సంకల నం 'తెలుగు పసిడి' గ్రంథానికి ఉప సంపాదకునిగా ఉన్నారు. అలాగే 2007 సంవత్సరంలో ప్రపంచ తెలుగు రచయితల మహాసభలలో ముఖ్య కార్యకర్తగా సేవలను అందించారు. భారత స్వాతంత్ర్య వజ్రోత్సవాల నేపథ్యంలో వివిధ రంగాలలో తెలుగువారి అరవై ఏళ్ళ ప్రగతి సమీక్షగా వెలువడిన 213 వ్యాసాల సంకలనం 'వజ్ర భారతి ' ఉద్గ్రంథానికి సంపాదక వర్గంలో ఉన్నారు. చిన్నప్పటి నుంచే ఆయనకు నాటకాలంటే ఇష్టం. నటన మీద ఇష్టంతో టీవీ ధారావాహికలు, చలనచిత్రాల్లో నటిస్తున్నా ఆయనకు నాటకాలతో అనుబంధం వల్లే జానపద కళల మీద ఆసక్తి పెరిగింది. ముఖ్యంగా 'పగటి వేషాలు' అంటే చాలా ఇష్టం. పగటి వేషమంటే పగలు ధరించే మారురూపం. అర్జునుడు బృహన్నలగా, వేంకటేశ్వరుడు ఎరుకల సానిగా మారురూపాలు ధరించి ప్రశంసా పాత్రులు అయినారు. చదువురాని 'గొల్లబోయ'. 'వితంతువు' తదితర వేషాలు సామాజిక చైతన్యాన్ని రగిల్చాయి. ఆయన రంగస్థలం మీద "ఫలించని వంచన" నాటికలో కథానాయికగా, "ఏక్ దిన్ కా సుల్తాన్"లో మీసాల వెంకటరత్నంగా "మనుషు లొస్తున్నారు జాగ్రత్త"లో రెడ్డి గా, "క్రాంతి"లో రామారావుగా, "ది ఇన్సిడెంట్"లో బ్రాహ్మణుడుగా, "తాకట్టు"లో జ్ఞానేశ్‌గా, "కీర్తిశేషులు" నాటకంలో మురారిగా, ఆకాశవాణి, విజయవాడ కేంద్రంలో "రాంబాబు కాపరం"లో రాంబాబుగా, జాతీయ నాటకం నాదయోగిలో రామ రాయుడిగా , "అపూర్వ నరకం"లో తమిళ అయ్యరుగా, హైదరాబాద్ దూరదర్శన్‌లో "మొదటికే మోసం" బొమ్మలాటలో పప్పెట్‌గా, "సంసారం సాగరం" మెగా సీరియల్‌లో మంత్రగాడుగా, మినీ మూవీలో గంగిరెడ్డిగా, లయ సీరియల్‌లో వెంకటరావుగా, అబ్బాయి ప్రేమలో పడ్డాడు చలన చిత్రంలో గుండు అనుచరుడుగా నటించారు.ఆకాశవాణి విజయవాడ కేంద్రం నుండి తొలి రంగుల సినిమా బొమ్మలాటనూ వివిధ భారతిలో ఇవ్వటం, పగటి వేషాలు, సామాజిక ప్రయోజనం అనే అంశం మీద మూడు వారాల ధారావాహిక ప్రసంగాలు, గుడివాడ నాటక రంగం మీద మూడు వారాల ప్రసంగాలు ఇచ్చారు.గుడివాడ పురపాలక సంఘ అడుసుమిల్లి ఉన్నత పాఠశాలలో చిత్రకళ ఉపాధ్యాయునిగా 1985 నుండి పనిచేసి, సాంకేతిక విద్యలు నేర్పిస్తూ విద్యార్థులను ఉత్యాహ పరుస్తూ నూతన దృక్పథాన్ని ప్రేరేపించారు. ఇందుకు ఆయన తన సొంత డబ్బును సమకూర్చి, స్క్రీన్ ప్రింటింగ్, ఫోటో లామినేషన్, పెయింటింగ్స్, పప్పెటరీ విద్యను బోధిస్తూ, ఒక కొత్త పద్ధతిలో బొమ్మలు వేయడం ద్వారా పిల్లలకు డబ్బు సంపాదించే మార్గాన్ని నేర్పించారు. పిల్లలతో బొమ్మలను తయారు చేసి, పప్పెట్ షోలను ఇప్పించడం స్వీయధనంతో తాతా రమేష్ బాబు ఈ కార్యక్రమాలు నిర్వహించారు. అంతర్జాతీయ సంస్థ ఆర్థిక సమతా మండలి, శ్రీకాకుళంలో .కొన్ని వందల మంది బాలబాలికలకు, అంగన్వాడి కార్యకర్తలకు, నమూనాలు తయారు చేయటం, స్క్రీన్ ప్రింటింగ్, మొదలయిన అనేక కళలలో సృజనాత్మక శిక్షణ ఇచ్చారు. అయిదు లక్షలకు పైగా అభినందన పత్రాలు, సూక్ష్మ చిత్రాలు, నీటి తైల వర్ణ చిత్రాలు చిత్రించారు. తాతా రమేశ్ బాబు వివిధ సీరియళ్లలో నటించారు.ఆడది, సంసారం-సాగరం, లయ, ఎదురీత, గంగతో రాంబాలు, అడవిపూలు, శ్రావణ సమీరాలు, మూగ మనసులు, అమ్మనా కోడలా, ప్రియమైన శత్రువు, అగ్నిపూలు, ఆకాశమంత, జాబిలమ్మ, రాములమ్మ, పాపం పద్మనాభం, ఇద్దరు అమ్మాయిలు, రాణివాసం, మనసు-మమత, అలక నంద, ఇది ఒక ప్రేమకథ, రియల్ డిటెక్టివ్స్, తాళికట్టు శుభవేళ, ఆడువారి మాటలకు అర్థాలు వేరులే తదితరాలతో నటించారు.ఆయన రాంబాబు కాపురం, నాదయోగి (జాతీయ నాటకం), అపూర్వ నరకం, కూటి విద్య, యశోధర, వసతిగృహం తదితర ఆలిండియా రేడియో - విజయ వాడ స్టేషను నుండి నాటకాల్లో పాల్గొన్నారు.ఆకాశవాణి, దూరదర్శన్, ఇతర టీవీ కార్యక్రమాల్లో నటుడిగా, ప్రయోక్తగా, వక్తగా పాల్గొన్న బహుముఖీన ప్రతిభా విశేషాల్ని కలిగిన రమేశ్ బాబు అనేక సత్కారాలు, సన్మానాలూ పొందారు. చిత్రకళా సంసద్ రాష్ట్ర ఉత్తమ చిత్ర పురస్కారం, యునెస్కో క్లబ్ వారి అంతర్జాతీయ సాంస్కృతిక పురస్కారం,తిలక్ విశిష్ట సాహితీ పురస్కారం, శేషేంద్రశర్మ పురస్కారం, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం, ఆం.ప్ర సాంస్కృతిక మండలి కృజి పురస్కారం, ఆం.ప్ర అధికార భాషా సంఘం భాషా సేవా పురస్కారం, జానపద కళామిత్ర పురస్కారం, తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ పురస్కారం, విశ్వకళా మహోత్సవ పురస్కారం, తదితరాలు కాక, ఆయనకు 2015 ఉగాది పురస్కారం చిత్రలేఖనం విభాగంలో లభించింది. తాతా రమేశ్ బాబు

# సమాఖ్య రక్షణకై చారిత్రాత్మక తీర్పు



సుప్రీంకోర్టు దేశ సమాఖ్య సూత్రాలను పరిరక్షించే విధంగా నిజమైన ఒక చారిత్రాత్మక తీర్పునిచ్చింది. రాష్ట్ర శాసనసభ సంకల్పాన్ని వమ్ము చేసే విధంగా ఒక గవర్నర్ తీసుకునే చర్య ఏదైనా రాజ్యాంగ విరుద్ధమని ప్రకటించింది. న్యాయ మూర్తులు జస్టిస్ జె.బి.పర్దీవాలా, జస్టిస్ ఆర్.మహదేవన్ లతో కూడిన సుప్రీంకోర్టు ద్విసభ్య ధర్మాసనం వెలువరించిన 414 పేజీల తీర్పు చాలా ధైర్యవంతమైంది. తమిళనాడు శాసనసభ ఆమోదించిన బిల్లులను తొక్కిపట్టిన గవర్నర్ ఆర్యన్ రవి రాజ్యాంగ పదవి దుర్వినియోగాన్ని తప్పు పట్టింది.1994లో ఎస్.ఆర్.బొమ్మై కేసులో 9 మంది సభ్యుల ధర్మాసనం ఇచ్చిన మైలురాయి వంటి తీర్పుల తరహాలోకి చెందే తీర్పు ఇది. రాష్ట్ర ప్రభుత్వాలను తొలగించటం కోసం 356వ అధికరణాన్ని నిరంకుశంగా ఉపయోగించే పద్ధతికి ఆ తీర్పు స్వస్తి పలికింది. ఆ విషయంలో కూడా గవర్నర్ల నివేదికను సాకుగా తీసుకుని ఈ నిరంకుశ అధికరణాన్ని దుర్వినియోగ పరచటం జరుగుతుండేది. అప్పటి నుంచి కేంద్ర ప్రభుత్వం 356 అధికరణంతో రాష్ట్ర ప్రభుత్వాలను రద్దు చేసి రాష్ట్రపతి పాలన విధించడంగా మారింది.రాష్ట్ర శాసనసభ ఆమోదించిన బిల్లులకు అనుమతినివ్వకుండా నిరవధికంగా తొక్కిపడుతున్న గవర్నర్ చర్యకు వ్యతిరేకంగా తమిళనాడు ప్రభుత్వం ఈ కేసులో సుప్రీంకోర్టుకు వెళ్ళింది. రాజ్యాంగంలోని 24వ అధికరణానికి అనుగుణంగా వ్యవహరించేందుకు గవర్నర్ నిరాకరించడంపై రాష్ట్ర ప్రభుత్వం రిట్ పిటిషన్ దాఖలు చేసింది. 200 అధికరణం ప్రకారం గవర్నర్‌కు మూడు అవకాశాలు (ఆప్షన్లు) ఉంటాయి. ఒకటి అసెంబ్లీ ఆమోదించిన బిల్లుపై ఆమోద ముద్ర వేయటం. లేదా తన ప్రశ్నలతో, వ్యాఖ్యలతో బిల్లును సభకు తిప్పి పంపడం. కాదంటే ఈ బిల్లు రాజ్యాంగ సూత్రాలను ఉల్లంఘిస్తుందని భావిస్తున్నట్లయితే రాష్ట్రపతి పరిశీలన కోసం పంపించటం అన్న మూడు పద్ధతులలో ఏదో ఒకటి అనుసరించాలి. ప్రస్తుతం ఈ కేసులోనే పది బిల్లులను తమిళనాడు శాసనసభ ఆమోదించి పంపగా గవర్నర్ ఆమోద ముద్ర వేయకుండా అట్టిపెట్టుకున్నారు. రాజ్యాంగ నిబంధనల ప్రకారం గవర్నర్‌కు బిల్లులను ఆమోదించటం తప్ప మరో అవకాశం ఏదీ లేదు. అలా చేసే బదులు గవర్నర్ ఈ బిల్లులు అన్నింటిని రాష్ట్రపతి పరిశీలనకు పంపించారు. గవర్నర్ అనుసరించిన ఈ చర్య 'నిజాయితీతో కూడింది కాదని' కోర్టు తేల్చి చెప్పింది. చట్ట ప్రకారం ఆయన చర్య తప్పు అని తీర్పు చెప్పింది. కోర్టు ఇంకాస్త ముందుకు వెళ్లి ఈ పది బిల్లులకు ఆమోదం లభించినట్టే భావించాలని కూడా తీర్పులో ప్రకటించింది. రాజ్యాంగం 200 అధికరణంలోని వివిధ నిబంధనల ప్రకారం గవర్నర్ నిర్ణయం తీసుకోవడానికి పాటించవలసిన కాల వ్యవధిని కూడా నిర్దేశించింది. ఒక బిల్లుకు ఆమోద ముద్ర వేయడం లేదా శాసన సభకు తిప్పి పంపడం అన్నది మూడు మాసాలలోగా జరగాలని కాలవ్యవధి ప్రకటించింది. అలా తిప్పి పంపిన బిల్లును గనుక శాసనసభ మళ్లీ ఆమోదించి గవర్నర్‌కు వెనక్కు పంపితే ఆమోద ముద్ర వేయవలసి ఉంటుంది. గవర్నర్ ఒక నిర్ణయం తీసుకునే విషయమై రాజ్యాంగం లోని అస్పష్టతను ఈ ఆదేశాల ద్వారా సుప్రీంకోర్టు భర్తీ చేసింది. రాష్ట్రపతి పరిశీలన నిమిత్తం పంపే విషయమై కూడా కోర్టు సకాలంలో సాహసోపేతమైన ఆదేశం ఇచ్చింది. కేంద్ర ప్రభుత్వం రాజకీయ లక్ష్యాలు నెరవేర్చుకోవడానికి ఉపయోగించుకునే రాజ్యాంగ సాధనాల్లో ఒకటిగా ఇప్పుడు ఈ ప్రక్రియ ఉంటుంది. గవర్నర్లు బిల్లును రాష్ట్రపతి పరిశీలన కోసం పంపించడం, తర్వాత కేంద్రం హుకుంల ప్రకారం నడుచుకోవడం దాని చేతుల్లో ఒక పనిముట్టుగా మారింది. కేరళ పోరాటం ఈ తీర్పు కేవలం తమిళనాడుకే కాకుండా అన్ని రాష్ట్రాలకు ఒక విజయం. కేరళ, కర్ణాటక, పంజాబ్, తెలంగాణ, పశ్చిమ బెంగాల్ వంటి రాష్ట్రాల శాసనసభలు ఆమోదించిన బిల్లులకు ఆమోద ముద్ర వేయకుండా గవర్నర్లు తొక్కి పడుతున్నారు. కేరళ మాజీ గవర్నర్ ఆరిఫ్ మహమ్మద్ ఖాన్ ఇదేవిధంగా తొక్కి పట్టిన విషయమై ఆ రాష్ట్ర ప్రభుత్వం కూడా రిట్ పిటిషన్ వేసింది. ఏప్రిల్ 8న తమిళనాడు పిటిషన్‌పై తీర్పు రాగానే కేరళ ప్రభుత్వ న్యాయవాది తమ పిటిషన్ కూడా అదే ధర్మాసనం విచారించాలని కోరారు. అయితే రాష్ట్రపతి ఏ నిర్ణయం తీసుకోకుండా అట్టిపెట్టినందున కేరళ అభ్యర్థనను సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఆమోదించలేదు. దాన్ని మే 13న విచారణకు నిర్ణయించారు. కేరళ గవర్నర్ ఇదేవిధమైన చర్యలకు పాల్పడ్డారు. కనుక కేరళ పిటిషన్ కూడా ఇదే ధర్మాసనం విచారించి ఉంటే మరింత బాగుండేది. కేంద్ర ప్రభుత్వం ఈ చారిత్రాత్మకమైన తీర్పుకు అనుగుణంగా కట్టుబడి వ్యవహరించాల్సి ఉంటుంది. గవర్నర్లు రాజ్యాంగ విరుద్ధంగా వ్యవహరించేలా పురికొల్పడం మానుకోవాలి. కేరళకు కొత్తగా వచ్చిన గవర్నర్ అప్పుడే సుప్రీంకోర్టు తీర్పును 'రాజ్యాంగ అతిక్రమణ'గా అభివర్ణించారు. ఈ విషయమై రాజ్యాంగ ధర్మాసనం వినాలనే కోర్కెలు కూడా వినిపిస్తున్నాయి. ఈ తీర్పును వమ్ము చేసేందుకు జరుగుతున్న అలాంటి ప్రయత్నాలన్నిటిని అడ్డుకోవాలి. రాష్ట్రాల హక్కులను కాలరాస్తూ విపరీత కేంద్రీకరణ దిశలో సాగుతున్న పోకడలకు వ్యతిరేకంగా జరిగే పోరాటంలో ఇదొక మైలురాయి వంటి

# తెలుగు చిత్రసీమలో ప్రథమ నేపథ్య గాయకుడు

"శ్రీ హనుమాన్ గురుదేవులు నా యెద పలికిన సీతా రామ కథ....నే పలికెద సీతా రామ కథ"... ఎమ్మెస్ రామారావు సుమధుర కంఠం నుండి జాలువారిన సుందరాకాండ వినని తెలుగు వారు ఉండరంటే అతిశయోక్తి కాదేమో. హనుమాన్ జయంతి, శ్రీ రామ నవమి నేపథ్యం లో, హనుమాన్ మండల దీక్షలు, రామ నవరాత్రుల సందర్భంగా ఎక్కడ విన్నా సుందరాకాండ వినిపించడం సర్వ సాధారణమే. అంతేకాక, ఆంజనేయ, రామాల యాలలో నిరంతరం మైకుల ద్వారా రామారావు గానం చేసిన సుందరా కాండ ప్రతిధ్వనించడం కద్దు. మోపర్తి సీతారామారావు అంటే ఎవరో చాలామందికి వెంటనే స్ఫురించక పోవచ్చును. కాని ఎం.ఎస్.రామారావు అనగానే తెలుగు సినిమాల తొలి నేపథ్య గాయకునిగా సంగీతాభిమానులకు, పాత తరం సినీ ప్రేక్షకులకూ ఆయన గుర్తుంటారు. సుందరదాసు' అన గానే ఆయన యావత్ తెలుగు ప్రజలందరికీ సుపరిచితులు, సుప్రసిద్ధులు. ఆయన రచించి, సంగీతం సమకూర్చి గానం చేసిన 'సుందరకాండ' గీతాలు యావ దాంధ్ర దేశంలోనూ మారు మ్రోగాయి. మారు మ్రోగుతు న్నాయి. ఇంకా మారు మ్రోగుతూనే ఉంటాయి. రామాయణంలోని మధురమైన 'సుందరకాండ' కథను, తేట తెలుగులో, మృదు మధుర మైన శైలిలో ఆయన పాడిన తీరు అసమానం, అపూర్వం, అద్వితీ యం. ఇలా మూడు విధాలుగా స్వీయ రచన గావించి, సంగీతం సమకూర్చి, స్వయంగా గానం చేసిన అసమాన ప్రతిభాశాలి ఎమ్మెస్ రామారావుకు ముందు మరొక లేరనడం అతిశయోక్తి కాదు. ఆయనకు "సుందర దాసు" అనే బిరుదు ఉంది. గేయ రూపంలో రచించి గానం చేసిన రామయణ భాగం సుందరకాండము "ఎమ్మెస్ రామారావు సుందరకాండ" గా సుప్రసిద్ధం. తులసీదాసు రచించిన హనుమాన్ చాలీసాను తెలుగులోకి అనువదించి ఆకాశవాణిలో పాడారు. ఆ రెండూ ఆయనకు మంచి గుర్తింపును, ఖ్యాతిని తెచ్చిపెట్టాయి.ఎమ్మెస్ రామారావు (మోపర్తి సీతారామారావు) 1921 మార్చి 7 న గుంటూరు జిల్లా అమృతలూరు మండలానికి చెందిన మోపర్రు గ్రామలో జన్మించారు. ఆయన తల్లిదండ్రులు

## వ్యాపార విస్తరణలో తొలి అడుగు విజయవంతం

### సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాం

**అగ్నిధార న్యూస్,( రామగుండం) :** వ్యాపార విస్తరణ దిశలో సింగరేణి తొలి అడుగు విజయవంతం అయిందని,ఇదే స్ఫూర్తితో ఇతర ఖనిజాల ఉత్పత్తికి ముందడుగు వేస్తామని సింగరేణి సీఎండీ బలరాం అన్నారు.నైనీ బొగ్గు బ్లాకును ప్రారంభించిన సందర్భంగా శనివారం హైదరాబాద్ సింగరేణి భవన్ లో అధికారులు,ఉద్యోగులు,కార్మిక సంఘాల నాయకులు సీఎండీ ఎన్.బలరాం ను కలసి అభినందనలు తెలుపారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ సింగరేణి ఇతర రాష్ట్రాల విస్తరణలో తొలి అడుగుగా ఒడిశా రాష్ట్రంలో నైనీ బొగ్గు గనిని విజయవంతంగా ప్రారంభించామని,ఇదే స్ఫూర్తితో ఇతర రాష్ట్రాలు దేశాలలో మరిన్ని గనులు,ఇతర ఖనిజ ఉత్పత్తులను కూడా చేపట్టేందుకు సన్నద్ధంగా ఉన్నట్లు తెలిపారు.నైనీ బొగ్గు గని ప్రారంభంతో సింగరేణి ఎక్కడైనా విస్తరించగలదన్న భరోసా,నమ్మకం అందరిలో కలిగిందన్నారు.నైనీ బొగ్గు బ్లాకు సాధన వెనుక రాష్ట్ర ముఖ్యమంత్రి,ఉప ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవతో పాటు,కేంద్ర బొగ్గు శాఖ మంత్రి,ఒడిశా రాష్ట్ర ముఖ్యమంత్రి స్థానిక ఎమ్మెల్యే,వివిధ శాఖల అధికారుల సహకారం ఉందన్నారు.తాను ఈ ప్రక్రియలో సమన్వయ బాధ్యతను స్వీకరించడం ఒక అదృష్టంగా భావిస్తున్నానని పేర్కొన్నారు. తొమ్మిదేళ్ల సుదీర్ఘకాలంలో అనేక మంది మాజీ సింగరేణి అధికారులు కూడా తమ వంతుగా కృషి చేశారని వారికి అభినందనలు తెలిపారు.సింగరేణి ఇక నుంచి కేవలం బొగ్గు ఉత్పత్తి సంస్థ గానే కాకుండా ఇతర ఖనిజాల ఉత్పత్తి సంస్థగా కూడా ఎదగనున్నదన్నారు.థర్మల్ విద్యుత్తుతో పాటు,పునరుత్పాదక విద్యుత్తు రంగంలో కూడా విస్తరించనున్నట్లు తెలిపారు.రాష్ట్ర కనీస వేతనాల కమిటీ చైర్మన్ జనక్ ప్రసాద్,గుర్తింపు కార్మిక సంఘం జనరల్ సెక్రెటరీ రాజకుమార్ మాట్లాడుతూ నైనీ సాధనలో రాష్ట్ర ప్రభుత్వం చొరవతో పాటు చైర్మన్ ప్రత్యేక కృషి ప్రశంసనీయమన్నారు.ఈ సందర్భంగా నిర్వహించిన వీడియో సమావేశంలో అన్ని ఏరియాల జనరల్ మేనేజర్లు,అధికారుల సంఘం నాయకులు,గుర్తింపు,ప్రాతినిధ్య సంఘాల నాయకులు, సీ.ఎం.ఓ.ఏ.ఐ ప్రతినిధులు కూడా నైనీ బొగ్గు గనిని సాధించటం ఒక చారిత్రక ఘట్టమని, చైర్మన్ కృషి ఎంతో ఉందని ప్రశందించారు.ఈ సమావేశంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూమెంట్)ఎస్.డి.ఎం.సుభాని నైనీ బొగ్గు గని నుండి తీసిన తొలి బొగ్గు పెల్ల తో చైర్మన్ ఉన్న చిత్రపటాన్ని జ్ఞాపికగా బహూకరించారు.శాలువతో సన్మానించారు.ఈ సమావేశంలో కొత్తగూడెం నుంచి సంస్థ డైరెక్టర్ (ఈ అండ్ ఎం) సత్యనారాయణ రావు, డెరెక్టర్ (ఆపరేషన్స్) ఎల్.వి.సూర్యనారాయణ రావు,డెరెక్టర్ (పి.పి) అండ్ (పా) వెంకటేశ్వర్లు,జి.ఎం (సీపీపీ) మనోహర్,కార్పోరేట్ విభాగాల అధిపతులు,సింగరేణి భవన్ నుంచి జీఎం (మార్కెటింగ్) ఎన్.వి.రాజశేఖర్ రావు,ఆయా ఏరియాల జీ.ఎం లు పాల్గొన్నారు.

## సింగరేణి పాఠశాలలలో.. సీ.బీ.ఎస్.ఈ బోధనకు అనుమతి..




**అగ్ని ధార న్యూస్, మందమర్రి మండలం ఏప్రిల్ 19** సింగరేణి సి.ఎం.డి, చైర్మన్,ఎన్.బలరాం ప్రత్యేక చొరవతో.. సెక్టర్-3 సింగరేణి హైస్కూల్లో సీ.బీ.ఎస్.ఈ బోధనకు అనుమతి మంజూరు

ధ్రువీకరణ పత్రం జారీ చేసిన సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్

సంస్థ చైర్మన్ ఎన్.బలరామ్ ప్రత్యేక చొరవతో..సింగరేణి పాఠశాలలో సీ.బీ.ఎస్.ఈ బోధనకు అనుమతి

ఈ ఏడాది నుంచి తరగతుల ప్రారంభం

సింగరేణి భవన్,ఏప్రిల్ 19, 2025

సింగరేణి ప్రాంతంలో కార్మికుల పిల్లలకు సెంట్రల్ సిలబస్ తో కూడిన విద్యను అందించాలన్న ఉద్దేశంతో సంస్థ సీ.ఎం.డీ ఎన్.బలరామ్ తీసుకున్న ప్రత్యేక చొరవతో సత్ఫలితానిచ్చింది. రామగుండం-2 ఏరియాలో గల సింగరేణి హైస్కూల్ సెక్టర్-3 పాఠశాలలో సీ.బీ.ఎస్.ఈ బోధనకు అనుమతి మంజూరు అయింది.ఈ మేరకు సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ శాఖ నుండి ఆ పాఠశాలకు అప్లికేషన్ ను మంజూరు చేస్తూ..ఏప్రిల్ 19వ తేదీన,సర్టిఫికెట్ జారీ అయింది.సింగరేణి విద్యాసంస్థల్లో విద్యా ప్రమాణాలు పెంపొందించాలన్న ఉద్దేశంతో ఏడాది క్రితం సంస్థ చైర్మన్ ఎన్.బలరామ్ సీ.బీ.ఎస్.ఈ వారిని సంప్రదించారు. సింగరేణి పాఠశాలలు అన్ని రకాల సౌకర్యాలతో,ల్యాబ్ లు,క్రీడ మైదానాలు విశాలమైన తరగతి గదులు వంటి వసతులతో ఉన్నాయని,తగిన అర్హతలు గల బోధనా సిబ్బంది కూడా ఉన్నందువల్ల కార్మికుల పిల్లలకు ఉన్నత స్థాయి విద్యను అందించేందుకు ఈ పాఠశాలల్లో సీ.బీ.ఎస్.ఈ బోధనకు అనుమతించాలని కోరారు.దీనిపై గత ఏడాది డిసెంబరు నెలలో సీ.బీ.ఎస్.ఈ అధికారుల బృందం రామగుండం-2 ఏరియాలో గల సింగరేణి హైస్కూల్ ను గత ఏడాది డిసెంబర్ లో,ఈ ఏడాది ఫిబ్రవరిలో సందర్శించి అక్కడ గల వసతుల్ని పరిశీలించారు. సీ.బీ.ఎస్.ఈ బోధనకు ఈ పాఠశాల అనుకూలంగా ఉందని గుర్తించారు. ఈ నేపథ్యంలో.. మంగళవారం నాడు సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ ఈ పాఠశాలకు తమ అఫ్లియేషన్ (3630560) మంజూరు చేస్తూ..సర్టిఫికేట్ ను జారీ చేసింది.1వ తరగతి నుంచి,8వ తరగతి వరకు సీబీఎస్ఈ తరగతులకు అనుమతులు ఇచ్చింది.దీంతో ఈ విద్యాసంవత్సరం నుంచి ఇక్కడ సీ.బీ.ఎస్.ఈ విద్యాబోధన ప్రారంభం కానుంది. సీ.బీ.ఎస్.ఈ బోధనతో సింగరేణి పాఠశాలలకు పూర్వవైభవం చేకూరనున్నదని కార్మిక సంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేశారు. సింగరేణి కాలరీస్ అభివృద్ధి కోసమే కాకుండా ఈ ప్రాంతంలో ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్యను అందించేందుకు ఆయన ప్రత్యేక చొరవ చూపుతున్నారని తెలిపారు.రానున్న రోజుల్లో సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ ప్రాంగణంలోనూ సీ.బీ.ఎస్.ఈ పాఠశాలను నెలకొల్పేందుకు,చర్యలు తీసుకోనున్నట్లు సీ.ఎం.డీ ఎన్.బలరామ్ పేర్కొన్నారు.

## అజారుద్దీన్‌కు బిగ్ షాక్

**హైదరాబాద్ :** టీమిండియా మాజీ క్రికెటర్, మహ్మద్ అజారుద్దీన్ కు బిగ్ షాక్ తగిలింది. హైదరాబాద్ లోని ఉప్పల్ స్టేడియంలో అజారుద్దీన్ పేరు తొలగించాలని ఆదేశాలు జారీ అయ్యాయి. ఉప్పల్ లోని రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ స్టేడియంలో నార్త్ స్టాండ్ కు అజారుద్దీన్ పేరు తొలగించాలని నిర్ణయం తీసుకున్నారు. అజారుద్దీన్ పేరు తొలగించాలని హెచ్‌సీఏ కు అంబుడ్స్ మన్ జస్టిస్ ఈశ్వరయ్య ఆదేశాలు జారీ చేశారు. లార్డ్స్ క్రికెట్ క్లబ్ వేసిన పిటిషన్ పై అంబుడ్స్ మన్ జస్టిస్ ఈశ్వరయ్య విచారణ జరిపారు. హెచ్‌సీఏ ప్రెసిడెంట్ గా ఉన్న సమయంలో అజారుద్దీన్ నార్త్ స్టాండుకు తన పేరు పెట్టుకోవాలని నిర్ణయం తీసుకున్నారు. తన పేరు తనే పెట్టుకోవాలన్న నిర్ణయం చెల్లదని అంబుడ్స్ మన్ స్పష్టం చేశారు. అజారుద్దీన్ నిర్ణయంలో విరుద్ధ ప్రయోజనాలున్నాయని అంబుడ్స్ మన్ తీర్పు ఇచ్చారు. దాంతో వెంటనే ఉప్పల్ స్టేడియంలో నార్త్ స్టాండ్ కు అజారుద్దీన్ పేరు తొలగించాలని హెచ్‌సీఏ కు ఆదేశాలు జారీ చేశారు. టికెట్లపై ఇక నుంచి ఆ పేరు ప్రస్తావన ఉండొద్దని అంబుడ్స్ మన్ జస్టిస్ ఈశ్వరయ్య తెల్చిచెప్పారు.ఇదివరకే హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ పై ఆరోపణలు ఉన్నాయి. పలుమార్లు హెచ్‌సీఏ వివాదాలకు కేంద్ర బింధువుగా మారింది. ఇటీవల సన్ రైజర్స్ హైదరాబాద్ ఫ్రాంచైజీ తమకు సరైన గౌరవం దక్కడం లేదని, హెచ్‌సీఏ ప్రతినిధులు సహకరించడం లేదని ఆరోపించింది. ఓ దశలో హైదరాబాద్ ను వీడి వేరే కేంద్రాన్ని తమ హోస్ట్ సిటీగా మార్చుకుంటామని సైతం ప్రకటన చేయడం తెలిసిందే. చివరికి హెచ్‌సీఏ ప్రతినిధులు, సన్ రైజర్స్ ప్రతినిధులు సమావేశమై ఐపీఎల్ టికెట్లు పాసులపై తేల్చడంతో వివాదం సద్దుమణిగింది.

## ఘనంగా ఘనంగా శాటిలైట్ టెక్నాలజీ డే వేడుకలు

**అగ్నిధార న్యూస్ ,(రామగుండం ):** రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో శాటిలైట్ టెక్నాలజీ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఆర్యభట్ట కృత్రిమ ఉపగ్రహం ప్రవేశపెట్టి 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా సింగరేణి పాఠశాల సెక్టార్ -2లో శనివారం ఆర్యభట్ట విజయోత్సవ వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు సాంకేతిక అంతరిక్ష పరిజ్ఞానాన్ని పెంచుకోవాల్సిందిగా సూచించారు.సైన్స్ ఉపాధ్యాయులు ఆర్యభట్ట ఉపగ్రహం పై అనేక విషయాలను వివరించారు.ఈ సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జ్ హెడ్మిస్ట్రెస్ స్వర్ణలత,రాధిక,సుజాత,శ్రీలత,రేష్మ పాల్గొన్నారు.

## చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

**జడ్జి దుర్గం గణేష్**

**అగ్నిధార న్యూస్,,(సుల్తానాబాద్):** ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని సుల్తానాబాద్ జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణేష్ అన్నారు. శనివారం మండల న్యాయ సేవాదికారా సంస్థ ఆధ్వర్యంలో మండలంలోని రేగడి మద్దికుంట గ్రామ పంచాయతీ ఆవరణలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి దుర్గం గణేష్ మాట్లాడుతూ ప్రజలకు ఉచిత న్యాయ సహాయం అందాలనే ఉద్దేశ్యంతో చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని న్యాయ విజ్ఞాన సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా మండల న్యాయ సేవాదికార సంస్థ పనిచేస్తుందని అన్నారు. ఈ సందర్భంగా పలువురు న్యాయవాదులు ప్రజలకు పలు చట్టాల గురించి వివరించారు. అనంతరం జడ్జి దుర్గం గణేష్, న్యాయవాదులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మేకల తిరుపతి రెడ్డి, ప్రధాన కార్యదర్శి బోయిని భూమయ్య, సెంకడ్ క్లాస్ మెజిస్ట్రేట్ నేరెళ్ల శంకరయ్య, ఎస్ ఐ శ్రవణ్ కుమార్, లోక్ అదాలత్ సభ్యులు మాదూరి ఆంజనేయులు, అవునూరి సత్యనారాయణ, ఆవుల శివకృష్ణ పాటు పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు

## అతి ప్రాచీన కళ పౌరానిక రామయణం కళకు జీవం

**అగ్ని ధార న్యూస్ ,(నెన్నెల) :** మండల కేంద్రంలోని కోణంపేట గ్రామంలో అతి ప్రాచిన కళ చిరుతల రామాయణం పౌరానిక నాటిక ఈ నెల 18 నుంచి 22 వరకు ప్రదర్శిస్తున్నట్లు సభ్యులు తెలిపారు. రామాయనములో ప్రధానంగా అయోధ్య, కిష్కింద, లంకా పురి పట్టణం అనే మూడు రాజ్యలలో జరిగిన కథను ఆధారంగా పూర్వంలో జరిగిన కథను కండ్లకు కట్టినట్లు వేషధారణ ధరించి 5 రోజులు ప్రదర్శన చేస్తారు.ప్రధాన ఘట్టాలైనా సీత స్వయం వరం,సీతా రాముల కళ్యాణం, వనవాసం, కిష్కిందా లో వాలి సంహారం,సీత అపహారణం, లంకకు పోవుటకు వారధి, రావన సంహారం చివరకు పట్టాభిషేకం తో కథ ముగుస్తుంది. ఈ ఐదు రోజులు రంగ రంగ వైభవం గా సాగుతున్న ఆటకు వివిధ గ్రామాల నుండి తరలి వస్తారు గ్రామంలో కన్నుల పండగ గా నిర్వహిస్తారు.

## సోమవారం కలెక్టరేట్ లో ప్రజావాణి కార్యక్రమం రద్దు

**జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి.**



**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా:** రాష్ట్ర ప్రభుత్వ సూచన మేరకు ఏప్రిల్ 17 నుంచి ఏప్రిల్ 26 తేదీ వరకు జిల్లాఅధికారులు భూభారతి - 2025 చట్టంపై మండలాల్లో రైతులకు అవగాహన కల్పించే కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. అందువల్ల ఏప్రిల్ 21 సోమవారం నాటి ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి శనివారం ప్రకటనలో తెలిపారు. ప్రజలు ఈ మార్పును గమనించి సోమవారం నాటి ప్రజావాణికి ఫిర్యాదులతో కలెక్టరేట్ కు ఎవరు రావద్దని కోరారు.

## ఈనెల 22న భూభారతి చట్టంపై అవగాహన.




**అగ్నిధార న్యూస్ కమాన్ పూర్** కమాన్ పూర్ మండలంలోని నాగారం గ్రామంలో గల రైతు వేదికలో ఈనెల 22న భూభారతి చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించడం జరుగుతుందని తహసిల్దార్ ఎం వాసంతి తెలిపారు. ఈ మేరకు శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఇటీవలే ప్రభుత్వం భూభారతి చట్టాన్ని ప్రవేశపెట్టిందని దీనిపై పూర్తిగా అవగాహన కల్పించేందుకు మధ్యాహ్నం రెండు గంటలకు నాగారంలోని రైతు వేదికలో భూభారతి పై అవగాహన సదస్సు నిర్వహించడం జరుగుతుందని దీనికిగాను పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, మంథని ఆర్డిఓ సురేష్, తోపాటు రెవెన్యూ అధికారులు హాజరవుతారని ఆమె పేర్కొన్నారు. భూ భారతి చట్టంపై అవగాహనను రైతులు, భూ యజమాన్యులు, వివిధ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు ప్రజలు అధిక సంఖ్యలో హాజరుకావాలని ఆమె పేర్కొన్నారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న హైమద్ కుటుంబానికి పరామర్శ

**కుటుంబానికి అండగా ఉంటానని 25,000 వేలు ఆర్థిక సహాయం**

**టాస్క్ సి ఓ ఓ ఐక్యత ఫౌండేషన్ ఛైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** తలకొండపల్లి మండలం చుక్కపూర్ గ్రామానికి చెందిన మాజీ వార్డు సభ్యులు ఎం.డి. హైమద్ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ, ఆర్థికంగా కుటుంబం ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకున్న సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి బాధితుని పరామర్శించి వైద్య ఖర్చుల నిమిత్తం రూ.25,000(ఇరవై ఐదు వేలు) ఆర్థిక సహాయం అందించి వారికి వారి కుటుంబానికి బరోసానిస్తు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలియజేశారు.ఈ సందర్భంగా హైమద్ మరియు వారి కుటుంబ సభ్యులు మాట్లాడుతూ, ఆపదలో అండగా ఉండి ఆదుకుంటున్నందుకు ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి కి ప్రత్యేక ధన్య వాదాలు తెలిపారు.

## శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి వీధి నాటకానికి విరాళం అందజేత

**విధి నాటకాల ద్వారా గ్రామాలలో మనుషుల మధ్య ఐక్య మత్యం**

**టాస్క్ సీఓఓ ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** వెల్దండ మండలం చౌదర్పల్లి గ్రామంలో గత మూడు రోజులుగా కొనసాగుతున్న, శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి నాటక కమిటీ బృందానికి తెలంగాణ టాస్క్ సి ఓ ఓ ఐక్యత ఫౌండేషన్ ఛైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి 30,000 వేల రూపాయలు విరాళం అందించారు. ఈ సందర్భంగా ఐక్యత పౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేంద్ర రెడ్డి మాట్లాడుతూ, వీధి నాటకాల ద్వారా గత చరిత్రలో జరిగిన సత్యాలు, సుపరిపాలన విధానాలు, మనుషుల మధ్య మంచి సంబంధాలను, ఇచ్చిన మాటకు కట్టబడే విధానం, గురు శిష్యుల అనుబంధం ఆనాడు జరిగిన పాటించిన విధానాలు సదా ఆచరణీయం, సమస్త మానవాళికి అలనాటి చరిత్రను నేటి మన సమాజానికి కళ్లకు కట్టినట్లు చూపించేవే ఈ బయలు వీధి నాటకాలని తెలిపారు. అందుకే మరుగున పడుతున్న ఇటువంటి సాంప్రదాయాలను, చరిత్ర ను నాటకాలను ప్రజలందరు ఆదరించాలని, తమ దైనందిన జీవన విధానాల్లో ఆ మార్గాలను అనుసరించాలని తెలిపారు. ఈసందర్భంగా వారు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో, చంద్రశేఖర్, కొండల్ యాదవ్ , మల్లయ్య, శ్రీశైలం, రంజాన్, లోడిగ శ్రీశైలం,నాటక బృందం సభ్యులు జంగయ్య సాయిలు, గొడుగు రాములు ,తిర్పతయ్య తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేర్చాలి

**రామగుండ ఎమ్మెల్యేం రాజ్ ఠాకూర్**

**అగ్ని ధార న్యూస్,( రామగుండం):** ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేర్చాలని రామగుండ ఎమ్మెల్యేం ఎం ఎస్ రాజ్ ఠాకూర్ విజ్ఞప్తి చేశారు.శనివారం గోదావరిఖని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పాలకుర్తి,అంతర్గాం మండలాల కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అనేక సంక్షేమ పథకాలను ప్రతి కుటుంబానికి చేరవేయడం ప్రతి కార్యకర్త బాధ్యత అని తెలిపారు.పేదల కోసం అందుబాటులో ఉంచిన సన్న బియ్యం పథకాన్ని ప్రజలకు వివరించాలని,లబ్ధిదారులకు ఏదైనా సమస్యలు ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు.ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు,పథకాలు గ్రామ స్థాయిలో ప్రతి ఒక్కరికీ అందేలా చర్యలు తీసుకోవాలని,కార్యకర్తలు ప్రజలతో సన్నిహితంగా ఉండి వారి సమస్యలను పరిష్కరించేందుకు ముందుండాలని సూచించారు.

## సన్న బియ్యం పంపిణీకి ప్రజల నుంచి సానుకూల స్పందన

**..... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**లబ్ధిదారు నివాసంలో ఎమ్మెల్యేతో కలిసి భోజనం చేసిన జిల్లా కలెక్టర్**

**అగ్ని ధార న్యూస్,( రామగుండం):** ప్రభుత్వం అందిస్తున్న సన్న బియ్యం పంపిణీ కార్యక్రమానికి ప్రజల నుంచి మంచి స్పందన లభించిందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రామగుండం నగరం 46వ డివిజన్ అడ్డగుంటపల్లి ఎస్సీ కాలనీ లో పి.ఎల్లయ్య, లక్ష్మి ఆధ్వర్యంలో తెల్ల రేషన్ కార్డు లబ్ధిదారుల ఆర్.అమృత, శారద, బి.గౌరవమణి, ఏ.స్వరూప కలిసి అమృత నివాసంలో ప్రభుత్వం ఇటీవలే పంపిణీ చేసిన సన్న బియ్యంతో స్థానిక ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ తో కలిసి భోజనం చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ప్రభుత్వ ఆదేశాలతో తెల్ల రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని, ఇక నుంచి రేషన్ లో సన్న బియ్యం మాత్రమే పంపిణీ చేయడం జరుగుతుందని, ఈ సంతోష సమయంలో లబ్ధిదారుల తో కలిసి భోజనం చేశామని అన్నారు. సన్న బియ్యం పంపిణీకి ప్రజల నుంచి మంచి స్పందన ఉందని, ప్రజలకు ప్రతి నెలా నాణ్యమైన సన్నబియ్యం రేషన్ ద్వారా అందించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ, పి.ఎల్లయ్య, లక్ష్మి ఇంట్లో కలెక్టర్ తో కలిసి మధ్యాహ్న భోజనం సన్న బియ్యంతో చేయడం సంతోషంగా ఉందని, గతంలో ఉమ్మడి రాష్ట్రంలో లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు లభించిందని, నేడు సన్న బియ్యం సరఫరా చేసి మంచి భోజనం చేసే అవకాశం కల్పించిందని లబ్ధిదారులు సంతోషంగా ఉన్నారని అన్నారు. ప్రజా ప్రభుత్వంలో పేదల కలలు నిజం అవుతున్నాయని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించామని, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, 500 గ్యాస్ సిలిండర్ సరఫరా, రైతు భరోసా, రైతు రుణమాఫీ వంటి కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. రాష్ట్రంలో 60 వేల మంది యువతకు ప్రభుత్వ ఉద్యోగాల అపాయింట్మెంట్ ఆర్డర్స్ అందించామని, బీసీ కుల గణన చేసి వారికి రాజ్యాధికారం అందాలని 42% రిజర్వేషన్ కల్పించామని అన్నారు. దళిత వర్గీకరణ చేసిన మొదటి రాష్ట్రంగా తెలంగాణ ప్రజా ప్రభుత్వంలో ఆవిర్భవించిందని అన్నారు. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం చేస్తూ సంక్షేమ కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందని, దేశానికి మార్గదర్శకంగా తెలంగాణలో పాలన నడుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రామగుండం తాసిల్దార్ శ్రీపాద ఈశ్వర్, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## హిజ్రా కి వేధింపులు యువకుడి ఇంటి ముందు ధర్నా...



**అగ్నిధారన్యూస్, మందమర్రి మండలం ఏప్రిల్ 19** మంచిర్యాల జిల్లా, మందమర్రి పట్టణంలో హిజ్రాల ధర్నా.కొన్ని రోజులుగా ప్రేమ పేరుతో అజయ్,అనే యువకుడు చందన అనే హిజ్రాన్ని వేధింపులకు గురి చేస్తున్నట్టు కొందరు హిజ్రాలు కలిసి, మందమర్రి పట్టణంలో నివసిస్తున్నటువంటి అజయ్ ఇంటిముందు బైఠాయించి..ధర్నా చేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...చందన అనే వ్యక్తిని అజయ్ అనే యువకుడు కొన్ని రోజులుగా,ప్రేమ పేరుతో వేధింపులకు గురిచేస్తూ..ఫోటో, వీడియోలు తీసి నాకు అడిగినప్పుడల్లా డబ్బులు ఇవ్వాలని బెదిరిస్తున్నాడ అని, మాట్లాడడం జరిగింది. స్థానికుల ద్వారా.. విషయం తెలుసుకున్న పోలీసులు రంగ ప్రవేశం చేసి హిజ్రాలను న్యాయం చేస్తామని నచ్చచెప్పడంతో న్యాయం కోసం హిజ్రాలు స్థానిక పోలీస్ స్టేషన్ కు వెళ్లడం జరిగింది.

## సింగరేణి రిటైర్మెంట్ కార్మికుల పెన్షన్ పెంపు

**హర్షం వ్యక్తం చేసిన మందమర్రి పట్టణ కాంగ్రెస్ నాయకులు..**



**అగ్నిధారన్యూస్, మందమర్రి మండలం ఏప్రిల్ 19** మందమర్రి పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం బి1 ఆఫీస్ వద్ద పార్టీ శ్రేణులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, కాకా వెంకటస్వామికి, పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ కి,చెన్నూరు శాసనసభ్యులు వివేక్ వెంకటస్వామికు పాలాభిషేకం చేయడం జరిగింది.ఈ సందర్భంగా..కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నోముల ఉపేందర్ గౌడ్ మాట్లాడుతూ...ఎన్నో ఏళ్ల కల రిటర్మెంట్ కార్మికుల పెన్షన్ కోసం గత సంవత్సరం నుండి,పార్లమెంటులో పోరాటాలు చేస్తున్న గడ్డం వంశీకృష్ణ కృషి వల్ల,140 కోట్ల నిధులు కేంద్రం కేటాయించేలా చేశారు.మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి సొత్కు సుదర్శన్ మాట్లాడుతూ...ఇది కేవలం గడ్డం వంశీ పోరాటాలు వల్లెనే సాధ్యమైందని, ఆనాడు కాకా వెంకటస్వామి సింగరేణి రిటైర్మెంట్ కార్మికులకు పెన్షన్ ఇప్పించడం జరిగింది.మళ్లీ 35 సంవత్సరాల తర్వాత ఏదైతే రిటర్మెంట్ కార్మికులు 500,1000 రూ.పెన్షన్ మాత్రమే వస్తున్న కార్మికులకు 10,000 రూ.పెన్షన్ ఇవ్వాలని కేంద్రం మీద ఒత్తిడి చేయడం జరిగింది.ఇది కేవలం గడ్డం వంశి కృషి వల్లనే సాధ్యమైందని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో..కాంగ్రెస్ నాయకులు పుల్లూరు లక్ష్మణ్,గుడ్ల రమేష్, నెరువట్ల శ్రీనివాస్ గడ్డం రజిని ఎండి జమీల్ పైడిమల్ల నర్సింగ్, మంద తిరుమల, బూడిద శంకర్ ఎర్ర రాజు,మంకు రమేష్, కనకం రాజు పాషా,కడలి శ్రీనివాస్ జావీద్ ఇసాక్ యూత్ కాంగ్రెస్ నాయకులు రాయబారపు కిరణ్,మాయ తిరుపతి,అర్జున్, రాచర్ల గణేష్ సంతోష్, మద్దెల విజయ్ శీను,ఖలీల్,రవి కిరణ్, సుజిత్ అన్వేష్ షరీఫ్ సారంగపాణి, అందువల లక్ష్మణ్, పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కార్మికుల పెన్షన్ ఫండ్



**అగ్నిధారన్యూస్, మందమర్రి మండలం ఏప్రిల్ 19** సింగరేణి కార్మికుల పెన్షన్ పథకం గత మూడు దశాబ్దాలుగా.. పూర్తిగా నిర్లక్ష్యానికి గురైంది.కేంద్ర మంత్రిగా పనిచేసిన కాకా వెంకటస్వామి ఈ పథకాన్ని ప్రారంభించినప్పటికీ, ఆ తరువాత ఒక్క రూపాయి కూడా పెన్షన్ పెరగలేదు.కార్మికుల భవిష్యత్తు పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన పాలక వ్యవస్థల వ్యతిరేకంగా, పార్లమెంటేరియన్ వంశీకృష్ణ కేంద్ర మంత్రులను,సింగరేణి అధికారులను కలసి, వారిని ఒత్తిడి చేశారు. పార్లమెంట్‌లో గళమెత్తారు. వినతిపత్రాలు సమర్పించారు.ఈ నిరంతర పోరాట ఫలితంగా..ఇప్పుడే సింగరేణి కాలరీస్ కంపెనీ ప్రతీ టన్నుపై రూ.20 పెన్షన్ ఫండ్‌కి కేటాయించేందుకు అంగీకరించింది.దీని ద్వారా రూ.140 కోట్ల భారీ నిధి పెన్షన్ ఫండ్‌కి చేరుతుంది.ఈ విజయాన్ని గౌరవిస్తూ,ఎంపీ వంశీకృష్ణ ప్రజలకు ఓ స్పష్టమైన సందేశం ఇచ్చారు.ఇది ఆరంభం మాత్రమే.నా లక్ష్యం ప్రతి కార్మికుడికి నెలకు రూ.10,000 పెన్షన్ అందే వరకు పోరాటం ఆగదు.ఈ ఉద్యమం ఇక ఒక్క వ్యక్తిదేగా కాదు..ఇది లక్షల మంది కార్మికుల ఆకాంక్ష."సింగరేణి కార్మికుల పట్ల నిబద్ధతను ఈ విజయంతో మరోసారి నిరూపించుకున్న ఎంపీ గడ్డం వంశీకృష్ణ కి కార్మిక సంఘాలు, ప్రజలు ఘనంగా స్వాగతం పలుకుతున్నారు.

# ఉచిత కంటి వైద్య శిబిరం






**ఉచిత కంటి వైద్య శిబిరాన్ని పరిసర ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి టాస్క్ సి ఓ ఓ ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేంద్ర రెడ్డి**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**వంగూరు మండలం కొండా రెడ్డిపల్లి గ్రామంలో ఎనుముల నరసింహారెడ్డి రామచంద్రమ్మ వారి కుటుంబ సభ్యులు వారి జాపకార్థంతో శంకర నేత్రాలయ వారితో ఉచిత కంటి పొర చికిత్స శిబిరం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సోదరులు ఎనుముల కృష్ణారెడ్డి ప్రారంభించడం జరిగింది. అనంతరం ఎనుముల కృష్ణారెడ్డి తో కలిసి కంటి వైద్య శిబిరాన్ని సందర్శించినఐక్యత ఫౌండేషన్ చైర్మన్ టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఉచిత కంటి వైద్య శిబిరం ఈనెల 19 తేది శనివారం నుండి 26 తేది బుధవారం వరకు కొనసాగనుంది అని కంటి శుక్లాల సమస్య ఉన్నవారికి ఉచితంగా సర్జరీలతో పాటు కంటి అద్దాలు కూడా పంపిణీ చేయబడునని,ఈ సదవకాశాన్ని పరిసర ప్రాంత ప్రజలందరు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రైతు కమిషన్ సభ్యులు కె వి ఎన్ రెడ్డి, ఎనుముల వేమా రెడ్డి,బొజ్జ వెంకట రెడ్డి, ఎనుముల లాల్ రెడ్డి, లాల్ యాదవ్ రాఘవేందర్ యాదవ్,వంశీ, అనిల్ కొండ్రెడ్డి లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి సంస్థ పరిరక్షణ కోసం, కార్మికుల సంక్షేమం కోసం..

**గోదావరిఖని లో ఎప్రిల్ 20 న జరిగే సదస్సు ను కార్మిక వర్గం జయప్రదం చేయాలని విజ్ఞప్తి. ఏఐటియుసి నాయకులు.**

**అగ్ని ధార న్యూస్,( రామగుండం):** సింగరేణి సంస్థ పరిరక్షణ కోసం, కార్మికుల సంక్షేమం కోసం యువ కార్మికులకు అవగాహన కల్పించేందుకు సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి ఆర్జీ వన్ ఆద్వర్యంలో ఈ నెల 20 న గోదావరిఖని లో యువ కార్మికుల సదస్సు ను ఏర్పాటు చేయడం జరిగిందని ఆ యూనియన్ ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి, ఆర్జీ వన్ బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం లు పేర్కొన్నారు. శనివారం గోదావరిఖని భాస్కర్ రావు భవన్ లో జరిగిన ఏఐటియుసి ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ వంద సంవత్సరాల కు పైగా చరిత్ర కలిగిన సింగరేణి సంస్థ నేడు ఆందోళన కరంగా ఉందని , బొగ్గు నిల్వలు ఇంకో ఐదు సంవత్సరాలలో పూర్తై, గనులు మూత పడె అవకాశం ఉందని వారు హెచ్చరించారు. సింగరేణి లో యాజమాన్యం కోట్ల రూపాయలు ఖర్చు చేసి గుర్తించిన బొగ్గు బ్లాక్స్ ప్రారంభించేందుకు సిద్ధంగా ఉన్న కేంద్ర ప్రభుత్వం అనుమతి ఇవ్వకుండా, వేలం పాట పేరు తో ప్రైవేటు వారికి ఇస్తూ, తెలంగాణా లో ఉన్న సింగరేణి సంస్థ ను నిర్వీర్యం చేసే విధంగా వ్యవహరిస్తుందని వారు ఆరోపించారు. కొత్త గనులు వస్తనే సింగరేణి సంస్థ మనుగడ కొనసాగుతుందని, లేకుంటే యువ కార్మికుల కు ఉద్యోగ భద్రత ఉండదని వారు పేర్కొన్నారు. భవిష్యత్తులో సంస్థ పరిరక్షణ కోసం, కార్మికుల సంక్షేమం కోసం యువ కార్మికులకు అవగాహన కల్పించేందుకు ఏఐటియుసి ఆర్జీ వన్ ఆద్వర్యంలో సదస్సు ను ఏర్పాటు చేయడం జరిగిందని, ఇట్టి సదస్సు లో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ముఖ్య అతిథిగా హాజరౌతారని, అదేవిధంగా ఏఐటియుసి ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్, అదనపు ప్రధాన కార్యదర్శి మిర్యాల రంగయ్య, కాకతీయ యూనివర్సిటీ ప్రొఫెసర్ శంకర్ నారాయణ లు కూడా పాల్గొని ప్రసంగించెదరని వారు పేర్కొన్నారు, కనుక యువ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు.

**యాజమాన్యం వైఖరి కి నిరసనగా వీడియో కాన్ఫరెన్స్ ను బహిష్కరించిన ఏఐటియుసి.**
**ఏఐటియుసి గెలిచిన ఏరియాల్లో ప్రాతినిధ్య సంఘాన్ని వీడియో కాన్ఫరెన్స్ కు పిలవడం సరైంది కాదు.**
**మండిపడ్డ ఏఐటియుసి నాయకులు.**

సింగరేణి సంస్థ ఒరిస్సా లోని నైని బ్లాక్ ను గత కొద్ది రోజుల క్రితం ప్రారంభించడం సంతోషకరమని, నైని బ్లాక్ ను ప్రారంభించిన సందర్భంగా యాజమాన్యం శనివారం అన్ని ఏరియాల్లో అధికారుల తో పాటు యూనియన్ నాయకులు పాల్గొనే విధంగా వీడియో కాన్ఫరెన్స్ ఏర్పాటు చేసిందని, ఇందులో గెలిచిన ఏరియాల్లో గుర్తింపు సంఘం ఏఐటియుసి తో పాటు ప్రాతినిధ్య సంఘం ఐఎన్టీయుసి ని ఆహ్వానించడం జరిగిందని, ఇది సరైంది కాదని, కోడ్ ఆఫ్ డిసిప్లిన్ ను ఉల్లంఘించి, యాజమాన్యం ఐఎన్టీయుసి కి వంత పాడిందని వారు ఆరోపించారు. పండుగ వాతావరణం పేరు తో యాజమాన్యం ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్ లో గుర్తింపు సంఘం ఏఐటియుసి తో పాటు మిగతా సంఘాలను కూడా ఆహ్వానించాల్సి ఉండగా యాజమాన్యం అధికార పార్టీ కి చెందిన యూనియన్ కు వంత పాడడం సరైంది కాదని వారన్నారు. గత పది సంవత్సరాలుగా అధికారంలో ఉన్న టిబిజికెఎస్, ప్రాతినిధ్య సంఘం గా ఉన్న ఏఐటియుసి ఏనాడూ నిబంధనలను ఉల్లంఘించలేదని, ప్రాతినిధ్య సంఘంగా ఏఐటియుసి కోడ్ ఆఫ్ డిసిప్లిన్ ప్రకారం నడుచుకోవడం జరిగిందని వారు పేర్కొన్నారు. యాజమాన్యం కొత్త విధానాన్ని ప్రవేశపెట్టి గుర్తింపు సంఘం ఏఐటియుసి కి ఇవ్వాల్సిన ప్రాధాన్యత ను ప్రాతినిధ్య సంఘానికి కంపేనీ కార్యక్రమాలకు పిలవడం సరైంది కాదని వారు పేర్కొన్నారు. యాజమాన్య వైఖరిని నిరసిస్తూ ఏఐటియుసి ఇట్టి వీడియో కాన్ఫరెన్స్ ను బహిష్కరించడం జరిగిందని వారు పేర్కొన్నారు. ఈ విషయాన్ని డైరెక్టర్ పి%ఉ%పి సూర్య నారాయణ, ఆర్జీ వన్ జనరల్ మేనేజర్ కు వివరించడం జరిగిందని వారు అన్నారు. సదస్సు సందర్భంగా గోదావరిఖని ఐదవ ఇంక్లైన్ చౌరస్తా నుంచి ఉదయం 9 గంటలకు బైక్ ర్యాలీ ఉంటుందని, ఈ ర్యాలీ మెయిన్ చౌరస్తా, మార్కండేయ కాలనీ, గౌతమి నగర్ నుంచి శ్రీ మయి పంక్షన్ హాల్ వరకు కొనసాగుతుందని, అనంతరం నాయకులు మాట్లాడుతారని వారు పేర్కొన్నారు. కనుక యువ కార్మికుల సదస్సు ను జయప్రదం చేయాలని వారు కోరారు. ఇంకా ఈ సమావేశంలో ఏఐటియుసి నాయకులు కందుకూరి రాజారత్నం, ఉప్పులేటి తిరుపతి, అజిమొద్దిన్, ఏవిఎస్ ప్రకాశ్, పడాల కనకరాజు, చెప్యాల మహేందర్ రావు, ఎజ్జ రాజయ్య, నూకల మొండి, గంగారపు చెంద్రయ్య, ఆఫీస్ కార్యదర్శి తొడుపునూరి రమేశ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అంతర్ జిల్లా వ్యవసాయ మోటార్ల దొంగలు ఇద్దరు అరెస్ట్

**వ్యవసాయ మోటార్ల దొంగలను చాకచక్యంగా పట్టుకున్న పోత్కపల్లి పోలీసులు**

**అగ్నిధార న్యూస్ (రామగుండం), :** ఈజీగా డబ్బు సంపాదించాలన్న ఉద్దేశంతో ఇద్దరు నిందితులు గత రెండు నెలలుగా పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ సర్కిల్ పరిధిలో లో రైతులు బావులపై, వాగులపై, చెరువు లపై, వ్యవసాయ నీటి అవసరాల కోసం ఏర్పాటు చేసుకున్న మోటార్లు , మోటార్ సర్వీస్ లను నిందితులు దొంగలించారు. ఇట్టి దొంగతనాలకు సంబందించి సర్కిల్ పరిధిలో కేసులు నమోదు చేయడం జరిగింది. ఇట్టి కేసుల దర్యాప్తు చేస్తున్న పోత్కపల్లి పోలీసులు శనివారం పోత్కపల్లి మండల పరిధిలో శానిగొండ గ్రామం శివారు జమ్మికుంట వెళ్లే రహదారిలో పోత్కపల్లి ఎస్ఐ ఉదయం 10:00 గంటల ప్రాంతం లో వాహనాలు తనిఖి చేస్తుండగా ట్రాలీ లో ఇద్దరు వ్యక్తులు సిరిగిరి ప్రసాద్ తండ్రి సమ్మయ్య, 25సం, బుడగజంగం, వృత్తి స్క్రాప్ బిసినెస్, ఆర్/ఒ తారకరామ కాలనీ , ఓదెల(ఏ 1), అంగిడి సాయికుమార్ తండ్రి సమ్మయ్య, 22 సం, ఎరుకల కులం, వృతి కూలి, ఆర్/ఓ ఓదెల గ్రామం (ఏ 2) అనుమానాస్పదంగా కనిపించగా వారిద్దరినీ పోలీసులు అదుపులకి తీసుకోని ట్రాలీ ని ఆపి తనిఖీ చేయగా అనుమనస్పదంగా వ్యవసాయ మోటర్స్, కరెంట్ సర్వీస్ వైర్ కనిపించగా దీని మీద పోలీసులు ఆరా తీయగా మొత్తం వ్యవహారం అంతా బయటకు వచ్చింది. వీరి దగ్గర నుంచి 39 మోటార్స్, 750 మీటర్స్ సర్వీస్ వైర్, ట్రాలీ సెల్ ఫోన్స్ స్వాధీనం చేసుకున్నారు.

**నేరస్తుల వివరాలు**

(ఏ 1)సిరిగిరి ప్రసాద్ తండ్రి సమ్మయ్య, 25సం, బుడగజంగం, వృత్తి స్క్రాప్ బిసినెస్, ఆర్/ఒ ఓదెల గ్రామం (ఏ2)అంగిడి సాయికుమార్ తండ్రి సమ్మయ్య, 22 సం, ఎరుకల కులం, వృతి కూలి, ఆర్/ఓ ఓదెల గ్రామం

స్వాదేనం చేసుకున్న వస్తువుల వివరాలు

1. 39 వ్యవసాయ మోటార్స్
2. 750 మీటర్స్ సర్వీస్ వైర్ స్వాధీనం. వీటి విలువ మొత్తం కలిపి 10,67,500/- రూపాయలు
3. ఆటో ట్రాలీ

**వివరాల్లోకి వెళితే....**

సిరిగిరి ప్రసాద్, తారకరామ కాలనీ , ఓదెల, పాత ఇనుపసామను వ్యాపారం చేస్తూ జీవిస్తాడు. సరియైన గిరాకి లేక ఆర్థిక ఇబ్బందులు పడుతూ, అతిగా మద్యానికి , జల్సాలకు అలవాటుపడి ఎలాగైనా డబ్బులు సంపాదించాలనే దుర్దేశ్యం తో ఆన్లైన్ బెట్టింగ్ లో డబ్బులు పెట్టి పేకాట ఆడి డబ్బులు పోగొట్టుకొన్నాడు. ఎలాగైనా డబ్బులు సంపదిన్చాలనే చెడు ఉద్దేశ్యంతో చిన్న చిన్న దొంగతనాలు చేస్తూ, గత 2 నెలల నుంచి ఓదెల గ్రామస్థుడు ఐన అంగిడి సాయికుమార్ తండ్రి సమ్మయ్య తో పరిచయం ఏర్పడి, ఇద్దరం కలిసి మద్యం సేవిస్తూ రాత్రి సమయలలలో ఇద్దరం కలిసి చిన్న చిన్న పాత ఇనుప సామాను దొంగాలి0చి గుర్తు తెలియని వ్యక్తులకు అమ్ముకొనేవారు. వీరి జల్సాలకు డబ్బులు సరిపోక, చుట్టుపక్కల రైతుల కరెంటు మోటర్లు దొంగతనం చేసి అమ్ముకొని నిర్ణయించుకొన్నాని పోత్కపల్లి, కాల్వ శ్రీరాంపూర్, జూలపల్లి, సుల్తానాబాద్ పోలీస్ స్టేషన్ ల పరిధిలో 39 వ్యవసాయ కరెంట్ మోటార్ లు, 750 మీటర్స్ కరెంట్ సర్వీస్ వైర్ ( కాచాపూర్ శివార్ లోని 6 మోటార్లు, కొనరాపేట్ శివారు లోని 1మోటార్, మల్యాల శివారు లోని 100 మీటర్ల వైరు, మడిపల్లి కెనాల్ దగ్గర 01 మోటార్, శివపల్లి శివారు లోని బావి వద్ద 1 మోటార్, కొమిరె ఎస్సారెస్పీ కెనాల్ దగ్గర్ 6 మోటార్ లు కొలనూర్ శివారులో ని 5 మోటర్లు మరియు పోత్కాపల్లి శానగొండ శివారులోని 4 మోటర్లు , 17 బావుల వైర్లు 170 మీటర్లు, రూప్నరయనపేట్ మానేరు లోని 23 బోరు మోటార్ ల వైర్లు 270 మీటర్లు, ఓదెల శివారులోని 6 మోటార్లు మరియు రూపనారాయణపేట శివారులోని 200 మీటర్ల వైరు ) ఆటో ట్రాలీలో తిరుగుతూ మోటార్లను ఎత్తుకెళ్ళడం వీరి అలవాటు. బోర్ ల మోటార్ లు, సర్వీస్ వైర్ లు దొంగలించి రైతులకు తీవ్ర నష్టం చేసి రైతులను భయాందోళనలకు గురి చేసారు.ఇట్టి నిందితులను చాకచక్యంగా పట్టుకున్న పోత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్, సిబ్బంది ఏఎస్ఐ రత్నాకర్, హెడ్ కానిస్టేబుళ్లు కిషన్, ప్రవాలిక, కానిస్టేబుళ్లు రాజేందర్, వెంకటేష్, రవి, రాజు, శివశంకర్, శంకర్, రామకృష్ణ, అశోక్, సతీష్, హరీష్, రజిత, ధనలక్ష్మి, తేజస్విని లను పెద్దపల్లి డిసిపి, కరుణాకర్ , పెద్దపెల్లి ఏ సి పి జి కృష్ణ , సుల్తానాబాద్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జి సుబ్బారెడ్డి గ అభినందించి రివార్డులను అందజేశారు.

## ఘనంగా నాగర్ కర్నూల్ జిల్లా న్యాయమూర్తులకు వీడ్కోలు



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** గత మూడు సంవత్సరాలుగా నాగర్ కర్నూల్ జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పదవీ బాధ్యతలు చేపట్టి తెలంగాణ రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ గా బదిలీపై వెళ్తున్న రాజేష్ బాబు, జిల్లా సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవా అధారిటీ కార్యదర్శి సబిత వీడ్కోలు సమావేశం నాగర్ కర్నూల్ కోర్టు ఆవరణలో శనివారం ఘనంగా జరిగింది. నాగర్ కర్నూల్ జిల్లా బార్ ఆసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ వీడ్కోలు కార్యక్రమానికి, కల్వకుర్తి కోర్టు సీనియర్ న్యాయమూర్తి శ్రీదేవి, కల్వకుర్తి కోర్టు జూనియర్ న్యాయమూర్తి కావ్య, కొల్లాపూర్ జూనియర్ సివిల్ జడ్జి జోష్న, నాగర్ కర్నూల్ జూనియర్ సివిల్ జడ్జి శ్రీనిధి ల తో పాటు బార్ అధ్యక్షులు, కార్యదర్శులు, సీనియర్, జూనియర్ న్యాయవాదులు హాజరయ్యారు. ఈ సందర్భంగా, జిల్లా ప్రధాన న్యాయమూర్తిగా డి.రాజేష్ బాబు, సీనియర్ సివిల్ జడ్జి జి.సబిత అందించిన సేవలు, సామాజిక సేవా కార్యక్రమాలను పలు న్యాయవాదులు కొనియాడారు. ఈ కార్యక్రమానికి, కల్వకుర్తి బార్ అసోసియేషన్ అధ్యక్షులు నరేందర్ రెడ్డి, మాజీ అధ్యక్షులు వెంకట్ రెడ్డి, చిందం కృష్ణయ్య, న్యాయవాదులు లక్ష్మణ్ రాజు, ఎస్ .మల్లేష్ ,బీ. మల్లేష్ యాదవ్, ఏ. జంగయ్య తదితరులు హాజరై శాలువా పూలమాలతో వీడ్కోలు పై వెళ్తున్న జడ్జీలను ఘనంగా సత్కరించారు. వారు కల్వకుర్తి కోర్టు అభివృద్ధికి ఎంతో కృషి చేశారని కొనియాడారు.

## లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులు పంపిణీ

**ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కల్వకుర్తి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కల్వకుర్తి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 61 మంది లబ్ధిదారులు కు మరియు చారకొండ మండలనికి చెందిన 11మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి పథకం మరియు షాది ముబారక్ పథకం చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కసి రెడ్డినారాయణ రెడ్డి, సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వం నిరుపేద ప్రజలకు అండగా ఉంటుందని ఆయన అన్నారు. త్వరలో అర్హులకు ఇందిరమ్మ ఇల్లు, తెల్ల రేషన్ కార్డులు జారీ చేయడం జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో, పొల్యూషన్ బోర్డ్ సభ్యులు బాలాజీ సింగ్, మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్, సంజీవ్ యాదవ్,మాజీ సర్పంచ్ గుమ్మకొండ రాములు,సుదర్శన్ రెడ్డి, రమాకాంత్ రెడ్డి, సతీష్,రామకృష్ణ, పడకంటి వెంకటేష్, దున్న సురేష్, వివిధ గ్రామాల లబ్ధిదారులు పాల్గొన్నారు.


## దశదినకర్మ లో పాల్గొని చిత్ర పటానికి నివాళులు అర్పించిన సుంకి రెడ్డి రాఘవేందర్ రెడ్డి



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** వెల్దండ పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిమ్మల తిరుపతి రెడ్డి కుమారుడు కీ.శే.లు అల్వాల్ రెడ్డి దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొని చిత్ర పటానికి పూలమాల వేసినివాళులు అర్పించిన టాస్క్ సి ఓ ఓ ఐక్యత ఫౌండేషన్ ఛైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి,ఈ కార్యక్రమంలో, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మిర్యాల శ్రీనివాస్ రెడ్డి,మైనార్టీ నాయకులు రషిద్,లక్ష్మణ్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## వివాహా రిసెప్షన్ లో పాల్గొని నూతన దంపతులకు ఆశీర్వాదం

**టాస్క్ సి ఓ ఓ ఐక్యత ఫౌండేషన్ ఛైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** వెల్దండ మండలం ఎం జి కాలనీ తండా కు చెందిన తిరుమలేశ్ నాయక్ రిసెప్షన్ కి హాజరైన ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి నూతన వధూవరులనుఆశీర్వదించి,శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో,మాజీ ఎంపీటీసీ కాడురామ్,మాజీ సర్పంచ్ కుమార్, దేశ్య నాయక్ జయంధ ర్,డీలర్ రాజు,రఘు లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# దంచికొడుతున్న ఎండలకు విలవిల్లాడుతున్న కాంట్రాక్టు కార్మికులు

**అధికారులు పని వేళలు మార్చడంలో ప్రాంతాల వారీగా కార్మికులను వేరు చేయడం దుర్మార్గం.**

**సింగరేణి యాజమాన్యం ఇచ్చిన నినాదం అందరికి సమానం కాదా?**

**డివిజన్లో కాంట్రాక్ట్ కార్మికులకురెండు నెలలకు పైగా వేతనాలు ఇవ్వకుండా అధికారులు స్పందించడం లేదు.**

**అగ్నిధార న్యూస్ ,(రామగుండం):** రోజురోజుకు పెరుగుతున్న వేసవి ఎండల తీవ్రతకు కాంట్రాక్టు కార్మికులు అల్లాడిపోతున్న అధికారులు మాత్రం ప్రాంతాలవారీగా కార్మికులను విభజిస్తూ, కార్మికుల పట్ల వివక్షను చూపించడం దుర్మార్గం. సింగరేణిలో ఒకే కుటుంబం, ఒకే లక్ష్యం, ఒకే గమ్యం అనే నినాదాన్ని అధికారులే పాటించక పోగా, ప్రాంతాలవారీగా కార్మికులను విడగొడుతూ వివక్షను పాటించడం దుర్మార్గమైన చర్య అని మండిపడ్డారు. సింగరేణి హెడ్ ఆఫీస్ కొత్తగూడెంలో, ఇతర ప్రాంతాలలో గత పది రోజుల నుండి పని వేళలు మార్చినప్పటికీ రామగుండం ఏరియాలో మాత్రం అందుకు విరుద్ధంగా, పని వేళలు మార్చకుండా కార్మికులను ఇబ్బందులకు గురి చేయడం ఎంతవరకు సమంజసమని ప్రగతిశీలసింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ టియుసిఐ గా ప్రశ్నిస్తున్నారు. ఒకవైపు ఎండల తీవ్రత రోజురోజుకు పెరుగుతుందని వాతావరణ శాఖ హెచ్చరిస్తు, తగు జాగ్రత్తలు తీసుకోవాలి అని మొత్తుకుంటున్న అధికారులు మాత్రం అవేవీ పట్టించుకోవడం లేదు. కాంట్రాక్టు కార్మికుల ప్రాణాలు అంటే అధికారులకు ఇంత చులకన ఎందుకు. పని వేళలు మార్చినంత మాత్రాన చేసే పని ఏమైనా తగ్గుతుందా ? అయినా ఎందుకు ఈ కార్మికుల పైన అధికారులు చిన్న చూపు. ప్రతి పనిలో కాంట్రాక్టు కార్మికుని ప్రాధాన్యత ఉన్న, వారి ఆరోగ్యాలను కాపాడటంలో మాత్రం అధికారులు పట్టించుకునే పరిస్థితి లేదు. ఈ ఎండల తీవ్రత వల్ల కార్మికులకు ఏదైనా జరిగితే దానికి పూర్తి బాధ్యత అధికారులే వహించాలి. ఇప్పటికైనా ఏరియా జీఎం స్పందించి కార్మికుల ఆరోగ్య దృశ్య పెరుగుతున్న ఎండల తీవ్రతను దృష్టిలో పెట్టుకుని పని వేళలు మార్చాలని కోరుకుంటున్నారు. రామగుండం 1 డివిజన్లో కాంట్రాక్ట్ కార్మికులకు రెండు నెలలకు పైగా వేతనాలు చెల్లించకుండా అధికారులు కనీసం స్పందించడం లేదు ప్రతి నెల 7వ తారీకు వేతనాలు ఇవ్వాలని గౌరవ డైరెక్టర్ పా ఇచ్చిన ఆదేశాల సైతం ఆర్జీవన్ డివిజన్ అధికారులు తుంగలో తొక్కుతున్నారు. ఎన్నిసార్లు విజ్ఞప్తి చేస్తున్న కాంట్రాక్టర్లు అధికారులు పెడచెవర పెడుతున్నారు వెంటనే ప్రతి నెల 7వ తారీకు వేతనాలు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. లేనియెడల కాంట్రాక్టు కార్మికులందరిని ఐక్యం చేసి జీఎం ఆఫీస్ ముందు పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమాలకు కూడా పిలుపునిస్తామని హెచ్చ తీస్తున్నారు.

# అక్రమ సంబంధానికి అడ్డుగా ఉన్నాడని భర్తను హత్య చేయించిన భార్య

**5లక్షల 50 వేలు నగదుకారు 5సెల్ ఫోన్లుస్వాధీనం**

**సాంకేతిక పరిజ్ఞానంతో కేసును చెదించిన పోలీసులు**

**హత్యకేసును చేదించిన అధికారులను సిబ్బందిని అభినందించినఎస్పీ**

**5 గురు నిందుతులు అరెస్ట్ రిమాండ్ కు తరలింపు**

**కేసు వివరాలు వెల్లడించిన వనపర్తి ఎస్పీ రావుల గిరిధర్**



**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా:** కామంతో కళ్లు మూసుకుపోయి అక్రమ సంబంధాలకు ఇతర వ్యామోహాలకు అలవాటుపడి బార్య భర్తను, భర్త భార్యను లేదా కడుపున పుట్టిన పిల్లలను చంపుకొని నిర్దాక్షణ్యంగా కుటుంబాలను చిదిమేసు కుంటున్నారు. ఇలాంటి సంఘటనే వనపర్తి జిల్లా పెబ్బేరు పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిందనీ జిల్లా ఎస్పీ శ్రీ లిరావుల గిరిధర్ అన్నారు. శనివారం ఎస్పీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఎస్పీ తెలిపిన వివరాల ప్రకారం మృతుడు అతని భార్య సునీత గత కొంత కాలంగా నరేశ్ అనే మేస్త్రి దగ్గర పని చేస్తున్న క్రమంలో అక్కడే పనిచేస్తున్న శ్రీరంగాపూర్ గ్రామానికి చెందిన అరవింద్ అనే వక్తితో సునీతకు అక్రమ సంబంధం ఏర్పడిందనీ, ఈ విషయం సునీత భర్తకు తెలిసి అరవింద్ ను హెచ్చరించడం జరిగిందన్నారు.

అప్పటి నుండి మృతుడు తన భార్యను ఇబ్బంది పెడుతున్నాడుఅని అందుకు పగతో సునీత తన భర్త అడ్డు తొలగించమని అరవింద్ కు చెప్పినదనీ తేదీ 18. 03.2025 నాడు సాయంత్రం అరవింద్ తన స్నేహితులు అయిన భగవంతు, గిరి ముగ్గురు అయ్యవారిపల్లిలో మద్యం తాగుతూ అరవింద్ నేను రేపు సాయంత్రం నా యొక్క స్నేహితుని కారు తీసుకొని అయ్యవారిపల్లికి వచ్చి మిమ్మల్ని ఎక్కించుకోని సూగూరుకి వెళ్ళి ఆంజనేయులు ద్వారా రవిని మద్యం త్రాగడానికని పిలిపించి ఊరి బయటకు తీసుకెళ్లి చంపాలని పథకం వేసుకున్నారని అన్నారు.

**నేరస్తుల వివరరాలు**

1) ఆలకుంట అరవింద్ తండ్రి వెంకటయ్య వయస్సు: 34 సంవత్సరాలు కులం: వడ్డెర, వృత్తి:మేస్త్రీ, నివాసం: శ్రీరంగాపూర్ మండలం గ్రామం వనపర్తి జిల్లా.

2) జూడం సునీత భర్త రవి వయస్సు: 33 సంవత్సరాలు, కులం: మాదిగ వృత్తి: కూలీ కొత్తసుగూర్ గ్రామం, పెబ్బేరు మండలం వనపర్తి జిల్లా.

3) అస్కార్ని భగవంతు తండ్రి రాముడు వయస్సు: 43 సంవత్సరాలు కులం: ఉప్పర వృత్తి: మేస్త్రి నివాసం: దేవరపల్లి గ్రామం పెబ్బేరు మండలం వనపర్తి జిల్లా.

4) పగడాల గిరి తండ్రి బయన్న వయస్సు: 22 సంవత్స రాలు కులం: ఎరుకలి, వృత్తి: కూలి నివాసం: చాగలమర్రి గ్రామం మండలము, నంద్యాల జిల్లా.

5) మీరు డి ఆంజనేయులు తండ్రి నారాయణ వయస్సు 50 సంవత్సరాలు కులము ఉప్పర వృత్తి: మేస్త్రి నివాసము: పాతసుగూరు గ్రామము, పెబ్బేరు మండలం, వనపర్తి జిల్లా

**నేరస్తుల నుండి స్వాదీనం**

5 లక్షల 50 వేలు నగదు

ఎటియోస్ కారు

5- సెల్ ఫోన్లు. స్వాధీనం

ఈ కేసును చేధించి నేరస్తులను పట్టుకుని, వారి నుండి నగదును బంగారు వస్తువులను స్వాదీనం చేసుకోవటానికి సహకరించిన పోలీసు అధికారులు,సిబ్బంది వనపర్తి డిఎస్పీ వెంకటేశ్వరావు, కొత్తకోట సీఐ, రాంబాబు,పెబ్బేరు ఎస్సై యుగంధర్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వర్ రెడ్డి కానిస్టేబుళ్లు, మురళి వెంకట్రాములు నరసింహ మధు బాలరాజు, మహిళ కానిస్టేబుల్ అనిత, ఎస్పీ అభినందించి నగదు రివార్డు అందజేశారు

ఈ కార్యక్రమంలో వనపర్తి డిఎస్పి వెంకటేశ్వరరావు, కొత్త కోట సీఐ, రాంబాబు, స్పెషల్ బ్రాంచ్ సీఐ, నరేష్, పెబ్బేరు ఎస్సై యుగంధర్ రెడ్డి, పోలీస్ సిబ్బంది. తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్యానికి అనుగుణంగా ధాన్యం సేకరణ ఏర్పాట్లు

**కలెక్టర్ క్రాంతి వల్లూరు వెల్లడి**

**వీ.సీ ద్వారా కలెక్టర్లతో సమీక్షించిన మంత్రులు ఉత్తమ్ కుమార్, సీతక్క**



**అగ్నిధారన్యూస్ "(సంగారెడ్డి)"** సంగారెడ్డి జిల్లా పుల్కల్ మండల కేంద్రంలో ఉన్న తహసీల్దార్ కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. జిల్లాలో నిర్దేశిత లక్ష్యానికి అనుగుణంగా ధాన్యం సేకరణ ఏర్పాట్లు సిద్ధం చేసినట్లు కలెక్టర్ క్రాంతి వల్లూరు తెలిపారూ.యాసంగి ధాన్యం కొనుగోళ్లు, తాగునీటి సరఫరాపై పౌర సరఫరాల శాఖ కమిషనర్ డీ.ఎస్. చౌహాన్ తో కలిసి సంబంధిత శాఖల మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీతక్క శనివారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా సంగారెడ్డి జిల్లాలో ధాన్యం కొనుగోళ్ల ఏర్పాట్ల గురించి కలెక్టర్ ,మంత్రి ఉత్తమ్ కుమార్ దృష్టికి తెచ్చారు. జిల్లాలో మొత్తం 218 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగుతున్నదనీ అందులో 107,88, 21 :02 కేంద్రాలో ప్రస్తుత సీజన్ లో వ్యవసాయ శాఖ అంచనా ప్రకారం 95,687 ఎకరాలలో రైతులు వరి ధాన్యం పంట పండించచారనీ ఇందులో దొడ్డు రకం ధాన్యం 88,033 ఎకరాలలో మరియు సన్న రకం ధాన్యం 7654 ఎకరాలలో పండించారాని తెలిపారు.సంగారెడ్డి జిల్లాలో వరి ధాన్యం దిగుబడి అంచనా:2,07,456 మెట్రిక్ టన్నులు (దొడ్డు ధాన్యం:1,93,677 మెట్రిక్ టన్నులు, సన్న ధాన్యం:13,779 మెట్రిక్ టన్నులు),1,52,000 దొడ్డు ధాన్యం మరియు 2,000 సన్న ధాన్యం ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేంద్రాల ద్వారా కొనుగోలు చేయవచ్చు అని అంచనా వివరాలు వివరించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ మాట్లాడుతూ, ఈ సారి యాసంగిలో దేశంలోనే అత్యధికంగా రికార్డు స్థాయిలో తెలంగాణ రాష్ట్రంలో వరి ధాన్యం సాగు అయ్యిందని అన్నారు. 54.89 లక్షల ఎకరాల్లో వరి పంట సాగు చేయగా, 137.10 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడులు వచ్చాయని వివరించారు. ఇందులో రాష్ట్ర వ్యాప్తంగా 8329 కొనుగోలు కేంద్రాల ద్వారా 70.13 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించాలని లక్ష్యంగా నిర్ణయించుకోవడం జరిగిందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ధాన్యం సేకరణకు ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని కలెక్టర్లకు సూచించారు. కాగా, రాష్ట్ర వ్యాప్తంగా ఏ ఒక్క నివాస ప్రాంతంలోనూ దాహార్తి సమస్య ఏర్పడకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి సీతక్క సూచించారు. తాగునీటి అవసరాల కోసం ప్రభుత్వం ప్రతి నియోజకవర్గానికి కోటి రూపాయల నిధులను కేటాయించిందని, ఎక్కడైనా తాగునీటి సరఫరాకు ఇబ్బందులు ఏర్పడితే తక్షణమే మరమ్మతు పనులు జరిపించాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ అధికారులు పాల్గొన్నారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం పుల్కల్ మండల తహసిల్దార్ కార్యాలయంలో పలు రెవెన్యూ రికార్డు లు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో లో పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ అంబదాస్ రాజేశ్వర్, ఆర్డిఓ పాండు, జిల్లా వ్యవసాయ అధికారి శివ కుమార్,పుల్కల్ తహసిల్దార్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవోపేతంగా వీరభద్రేశ్వరస్వామి కళ్యాణం, రథోత్సవ ఊరేగింపు మహోత్సవం



**అగ్నిధారన్యూస్ "(సంగారెడ్డి)"** సంగారెడ్డి జిల్లా తెలంగాణ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా మండలకేంద్రమైన రాయికోడ్ లో కొలువుదీరిన శ్రీభద్రకాళి సమేత వీరభద్రేశ్వర జాతర మహోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం సాయంత్రం శ్రీభద్రకాళి సమేత వీరభద్రేశ్వరస్వామికి వేదమంత్రోచ్చరణలతో అంగరంగ వైభవంగా కళ్యాణం నిర్వహించడం జరిగింది,అలాగే వీరభద్రేశ్వర మందిరం నుండి బసవేశ్వర మందిరం వరకు డప్పుచప్పుళ్ల తో పిల్లలు,పెద్దలు, యువకులు నృత్యాలు చేస్తూ ,పద్యాలు పాడుతూ,కేరళ సంప్రదాయ వాయిద్యాల తో పురవిధులగుండా వైభవోపేతంగా రథోత్సవ ఊరేగింపు నిర్వహించారు, అనంతరం వీరభద్రేశ్వర ఆలయ వద్ద బీరప్ప చరిత్ర లోని కళాకారులు వివిధ పాత్రలలో లీనమై బీరప్ప పౌరాణిక నాటకాన్ని ప్రదర్శించారు.

## ఘనంగా రన్ ఫర్ జీసస్ గుడ్ ఫ్రైడే



**అగ్నిధారన్యూస్ "(సంగారెడ్డి)"** సంగారెడ్డి జిల్లా ఈస్టర్ పండుగలను పురస్కరించుకుని మండలంలోని అన్ని సంఘాల క్రైస్తవులు, యువకులు ఘనంగా రన్ ఫర్ జీసస్ బైక్ ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. శనివారం నాడు రాయికోడ్ చౌరాస్త నుండి రాయికోడ్ మండల కేంద్రం వరకు ఏసుక్రీస్తు ప్రభువు వారి పునరుద్దానాన్ని, అందరిని సమానంగా చూడాలని, ప్రేమ, కరుణ భావాలతో మెలగాలనే ఏసు క్రీస్తు సందేశాన్ని చాటిచెబుతూ శాంతియుతంగా బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో , వివిధ గ్రామాల పాస్టర్లు మరియు క్రైస్తవులు యువకులు పాల్గొన్నారు.

## దేవాలయ అభివృద్ధికి కృషి చేస్తా

**గ్రామ ప్రజల అందరి సహకారంతో దేవాలయ నిర్మాణాన్ని పూర్తి చేసుకుందాం**

**టాస్క్ సి ఓ ఓ ఐకృత ఫౌండేషన్ ఛైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి**






**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** తలకొండపల్లి మండలర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి కి గ్రామ ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. గ్రామ ప్రజల కోరిక మేరకు గ్రామ పర్యటనలో భాగంగా పునర్నిర్మాణంలో ఉన్న శ్రీ శివ రామాంజనేయ స్వామి దేవాలయాన్ని సందర్శించి,గ్రామస్తుల కోరిక మేరకు దేవాలయ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని తెలియజేస్తూ, దేవాయల పునర్నిర్మాణంలో తను వంతు భాగం అయితున్నందు కు సంతోషంగా ఉందని,తనను గ్రామానికి ఆహ్వానించి ఘన స్వాగతం పలికిన గ్రామస్తులకు సందర్భంగా కృతజ్ఞతలు తెలిపిన ఐక్యత ఫౌండేషన్ ఛైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి,అదే విదంగా గ్రామస్తులు దేవాలయాన్ని సందర్శించి, అభివృద్ధికి సహకారం అందిస్తున్న సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ని శాలువాతో సత్కరించి,ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అంతారం మాజీ సర్పంచ్ రాములు, స్థానిక నాయకులు కిషోర్, మహేష్, జగదీష్, బాలరాజు శ్రవణ్ శ్రీధర్ మార్కండేయ కేశవులు సాయిలు,ఆంజనేయులు శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.



# ఎందుకీ పైశాచిక ఆనందం

## సినిమాను చంపే హక్కు మీకు లేదు.. మిమ్మల్ని క్షమించకూడదు

నందమూరి కళ్యాణ్ రామ్, విజయశాంతి ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం అర్జున్ సన్నాఫ్ వైజయంతి ప్రదీప్ చిలుకూరి దర్శకత్వం వహించిన ఈ మూవీ ఏప్రిల్ 18న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈ చిత్రానికి మిక్స్‌డ్ రివ్యూలు వస్తున్నాయి. మిశ్రమ స్పందన మధ్య సినిమా తొలిరోజు దాదాపు రూ.5 కోట్ల కలెక్షన్స్ రాబట్టింది. డిస్ట్రిబ్యూటర్లు పెట్టిందంతా మంగళవారం లోపు తిరిగి వచ్చేస్తుందని కళ్యాణ్ రామ్ ధీమాగా ఉన్నాడు. అయితే విజయశాంతి మాత్రం సినిమాకు నెగెటివ్ రివ్యూ ఇచ్చినవారిపై ఆగ్రహం వ్యక్తం చేసింది. శనివారం ఏర్పాటు చేసిన అర్జున్ సన్నాఫ్ వైజయంతి సినిమా సక్సెస్ మీట్‌లో విజయశాంతి మాట్లాడుతూ.. సినిమాను ఖూనీ చేద్దామనుకునే వారికి మా హెచ్చరిక.. సినిమాలపై తప్పుడు ప్రచారం చేసే వారు తమ పద్ధతి మార్చుకోవాలి. కొంత మంది కావాలనే శాడిజంతో సినిమాల్ని ఇబ్బందిపెడుతున్నారు. ప్రతి ఒక్క మూవీ ఆడాలనేది మా కోరిక. బాగున్న సినిమాను బాగా లేదని, బాగోలేని సినిమాను బాగుందని ప్రచారం చేయడం ఏంటి? చిన్న మూవీ అయినా పెద్ద మూవీ అయినా ఎన్నో ఆశలతో పరిశ్రమలోకి వస్తారు. సినిమా నచ్చకపోతే చూడకండి, నిశ్శబ్దంగా ఉండండి. సినిమా నచ్చలేదని.. ఖూనీ చేద్దామని కొన్ని దుష్ట శక్తులు ప్రయత్నిస్తున్నాయి. థియేటర్లలో ప్రజలు మా మూవీ చూసి అద్భుతంగా ఉందంటున్నారు. ప్రజలకు నచ్చిన సినిమాలపై మీకెందుకు అంత పైశాచిక ఆనందం. మనస్ఫూర్తిగా దీవించడం నేర్చుకోండి.. అంతేకానీ మంచి చిత్రాలను చంపే హక్కు మీకు లేదు. సినిమా ఇండస్ట్రీని బతికించండి. సినిమాను చంపేస్తే కొన్ని జీవితాలు పోతాయి. కోట్లు ఖర్చుపెట్టి తీసే సినిమాలను నాశనం చేసేవాళ్లను జీవితంలో క్షమించకూడదు అని విజయశాంతి పేర్కొంది.



# పెళ్లిపై నమ్మకం లేదు

దక్షిణాది చిత్రపరిశ్రమలో ఆమె తోపు హీరోయిన్. దాదాపు రెండు దశాబ్దాలుగా ఎన్నో సూపర్ హిట్ సినిమాలతో ప్రేక్షకులను అలరించింది. మెగాస్టార్ చిరంజీవి, బాలకృష్ణ, నాగార్జున, ప్రభాస్, ఎన్టీఆర్ వంటి స్టార్ హీరోలతో నటించి మెప్పించింది. ప్రస్తుతం సౌత్ ఇండస్ట్రీలో కుర్ర హీరోయిన్లకు గుబులు పుట్టిస్తోంది. 41 ఏళ్ల వయసులోనూ ఏమాత్రం తరగని అందం.. చేతినిండా సినిమాలతో బిజీగా ఉంటుంది. ఇటీవలే ఓ భారీ బ్లా బస్టర్ సినిమాతో అడియన్స్ ముందుకు వచ్చిన ఈ అమ్మడు.. ఇప్పుడు మరో మూవీతో థియేటర్లలో సందడి చేయబోతుంది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఈ అమ్మడు.. పెళ్లి గురించి ఆసక్తికర కామెంట్స్ చేసింది. ఆమె మరెవరో కాదు.. త్రిష. నాలుగు పదుల వయసులోనూ వరుస సినిమాలు చేస్తూ ప్రేక్షకులను అలరిస్తుంది. అయితే త్రిష ప్రేమ, పెళ్లి గురించి రోజుకో న్యూస్ నెట్టింట చక్కర్లు కొడుతుంది. ఇప్పటికే ఎన్నోసార్లు త్రిష పెళ్లి గురించి వార్తలు రాగా.. తాజాగా మరోసారి వివాహం గురించి తన అభిప్రాయాన్ని బయటపెట్టింది. తనకు పెళ్లిపై సదుద్దేశం లేదని తెలిపిందే. ప్రస్తుతం త్రిష థగ్ లైఫ్ చిత్రంలో నటిస్తున్న సంగతి తెలిసిందే. కమల్ హాసన్ ప్రధాన పాత్రలో నటిస్తున్న ఈ మూవీ త్వరలోనే అడియన్స్ ముందుకు రానుంది. ఈ క్రమంలో కొన్ని రోజులుగా ఈ మూవీ ప్రమోషన్స్ జోరుగా నిర్వహిస్తుంది చిత్రయూనిట్. ఈ మూవీ ప్రమోషన్లలో భాగంగా పాల్గొన్న త్రిష.. తాజాగా తనకు పెళ్లి పై ఉన్న అభిప్రాయాన్ని బయటపెట్టింది. మూడుముళ్ల బంధంపై మీ అభిప్రాయం ఏమిటి ? అని అడగ్గా.. త్రిష మాట్లాడుతూ.. "నిజం చెప్పాలంటే నాకు వివాహంపై నమ్మకంలేదు. నాకు

# మలయాళంలో హిట్.. తెలుగు రిలీజ్ ఎప్పుడంటే?



గతేడాది రిలీజైన మలయాళ డబ్బింగ్ సినిమా 'ప్రేమలు'.. తెలుగు ప్రేక్షకుల్ని కూడా బాగానే అలరించింది. ఇందులో హీరోగా చేసిన నస్లేన్ ఇప్పుడు మరో క్రేజీ మూవీతో టాలీవుడ్ లోకి రాబోతున్నాడు. ఆ చిత్ర ట్రైలర్ ని తాజాగా రిలీజ్ చేశారు. ఈ నెల 10న మలయాళంలో రిలీజైన 'జింఖానా' సినిమా హిట్ అయింది. మెగాస్టార్ మమ్ముట్టి 'బజూక'తో పోటీపడి మరీ ప్రేక్షకుల్ని ఎంటర్ టైన్ చేస్తోంది. బాక్సింగ్ బ్యాక్ డ్రాప్ స్టోరీతో తీసిన ఈ చిత్రాన్ని ఇప్పుడు ఏప్రిల్ 25న తెలుగులోనూ రిలీజ్ చేయబోతున్నారు. ట్రైలర్ బట్టి చూస్తే.. అల్లెప్పీలో కొందరు ఆవారా కుర్రాళ్లు అనుకోకుండా బాక్సింగ్ నేర్చుకోవాల్సి వస్తుంది. ప్రారంభంలో కామెడీగానే ఉంటారు గానీ తర్వాత సీరియస్ బాక్సర్స్ అయిపోతారు. మరి చివరకు ఏమైందనేదే స్టోరీలా అనిపిస్తుంది.



# మహేష్ బాబు మిస్సైన సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్టుకొట్టిన రామ్ చరణ్



సాధారణంగా సినీరంగంలో ఒక హీరో మిస్సైన సినిమాను మరో చేయడం సహజం. కొన్నిసార్లు ఒక హీరో ఖాతాలో పడాల్సిన హిట్స్ మరో హీరోకు చేరుతుంది. అలాగే కొన్ని డిజాస్టర్స్ సైతం అందుకుంటారు. ఇప్పుడు మనం మాట్లాడుకుంటున్న సినిమా కూడా అలాంటిందే. నిజానికి సూపర్ స్టార్ మహేష్ బాబు చేయాల్సిన ఈ సినిమా అనుకోకుండా రామ్ చరణ్ వద్దకు చేరింది. ఈ మూవీతో భారీ విజయాన్ని అందుకున్నారు రామ్ చరణ్. తెలుగు చిత్రపరిశ్రమలో కృష్ణ వారసుడిగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు మహేష్, రాజకుమారుడు, యువరాజు, మురారి వంటి చిత్రాలతో ప్రత్యేక ఇమేజ్ క్రియేట్ చేసుకున్నారు. ఇక పోకిరి సినిమా తర్వాత మహేష్ కెరీర్ ఒక్కసారిగా మారిపోయింది. పోకిరి సినిమాతో అటు మాస్ హీరోగాను ఫాలోయింగ్ సంపాదించుకున్నారు. అయితే మీకు తెలుసా.. మహేష్ బాబు చేయాల్సిన ఓ సినిమా రామ్ చరణ్ వద్దకు చేరింది. ఈ మూవీతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్నారు చరణ్. ఇంతకీ ఆ సినిమా ఏంటో తెలుసా..? అదే ఎవడు. వంశీ పైడిపల్లి మొదట ఈ సినిమాని మహేష్ బాబుతో తీయాలని భావించారట. అయితే అప్పటికే వరుస సినిమాలతో మహేష్ బాబు బిజీగా ఉండడంతో రెండేళ్లు సమయం పడుతుందని తెలిసిందట. మహేష్ బాబు హీరోగా.. జూనియర్ ఎన్టీఆర్ ను అతిథి పాత్రలో తీసుకోవాలని భావించారట. కానీ ఆ సమయంలో తారక్ ఈ గెస్ట్ రోల్ చేసేందుకు అంతగా ఆసక్తి చూపించలేదట. దీంతో ఈ సినిమా రామ్ చరణ్ వద్దకు చేరింది. ఈ సినిమాలో మహేష్ బాబు స్థానంలో రామ్ చరణ్, జూనియర్ ఎన్టీఆర్ స్థానంలో అల్లు అర్జున్ నటించారు. ఈ సినిమాకు బాక్సాఫీస్ వద్ద మంచి రెస్పాన్స్ వచ్చింది. ఇందులో కాజల్, శ్రుతి హాసన్ హీరోయిన్లుగా నటించగా.. ఈ చిత్రంలోని సాంగ్స్ సైతం సూపర్ హిట్ అయ్యాయి. ఇదిలా ఉంటే ప్రస్తుతం మహేష్ బాబు డైరెక్టర్ రాజమౌళీ తెరకెక్కిస్తున్న సినిమాలో నటిస్తున్న సంగతి తెలిసిందే. అటు రామ్ చరణ్ పెద్ది మూవీ చిత్రీకరణలో బిజీగా ఉన్నారు.

# తెలుగు నటుడి కారు బీభత్సం..

## వాహనాలపైకి దూసుకెళ్లడంతో ఇద్దరికి గాయాలు

తమిళనాడు చెన్నైలో షాకింగ్ ఘటన చోటు చేసుకుంది. తెలుగు నటుడు, జాతీయ అవార్డు గ్రహీత బాబీ సింహా కారు బీభత్సం సృష్టించింది. ఎక్కడుతంగల్ - చెన్నై ఎయిర్‌పోర్ట్ రోడ్డులో అదుపుతప్పి ముందు వెళ్తున్న వాహనాలపైకి దూసుకెళ్లింది. ఈ ఘటనలో ఇద్దరు వ్యక్తులు గాయపడ్డారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బాబీ సింహా కారు ఎక్కడుతంగల్ నుంచి చెన్నై ఎయిర్‌పోర్ట్‌కు వెళ్తోంది. ఈ క్రమంలో అలందూర్ మెట్రో స్టేషన్ వైపు ఉన్న కత్తిపార ఫ్లైఓవర్ దిగుతుండగా కారు అదుపుతప్పి ముందు వెళ్తున్న వాహనాలపైకి దూసుకెళ్లింది. ఘటన సమయంలో నటుడు కారులో లేడని పోలీసులు తెలిపారు. ఈ ఘటనలో ఇద్దరు వ్యక్తులు గాయపడ్డారు. ప్రమాదంలో ఆటోలు, ద్విచక్ర వాహనాలు, కార్లు సహా ఆరు వాహనాలు దెబ్బతిన్నాయి. వెంటనే పోలీసులు అక్కడికి చేరుకొని డ్రైవర్ పుష్పరాజ్‌ను అదుపులోకి తీసుకున్నారు. గాయపడ్డవారిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. మద్యం మత్తులో కారు నడపడం వల్ల ఈ ప్రమాదం జరిగినట్లు చెన్నై ట్రాఫిక్ పోలీసులు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. బాబీ సింహా.. చిరంజీవి నటించిన 'వాల్తేరు వీరయ్య', కమల్ హాసన్ నటించిన 'భారతీయుడు-2', రవితేజ 'డిస్కో రాజా', రజాకార్ తదితర చిత్రాల్లో నటించారు.

Printed Published Edited and Owned by Chegonda Ravikumar Yadav.Printed at Sri Laxmi Printing Press H.NO.4_6_157 Peddapalli Pin co.505172 State Telangana
TITLE CODE:TELTEL02040 EDITOR: Chegonda Ravikumar Yadav Contact Number.8008817828. Email.agnidharanews@gmail.com http://www.agnidharanews.com